జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 27 ఫిబ్రవరి 2025 | సంపుటి : 15 | సంచిక : 179 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# ఎన్నికల ఫైటింగ్‌కు రెడీ

- రేపు ఎమ్మెల్సీ ఎన్నికలు..
- సజావుగా ఎన్నికలు నిర్వహణకు చర్యలు
- ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు
- చేతులెత్తేసిన వైసీపీ.. టీడీపీకి పోటీ ఎవరంటే..



ప్రజాజ్యోతి అమరావతి

: శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ ఎంఎల్ సి తో పాటు కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిర్వహించేందుకు అధికారు అన్ని చర్యలు తీసుకున్నారు. ఎన్నికల పోలింగ్ ను ఎటువంటి ఒత్తిడులకు లోను కాకుండా సజావుగా నిర్వహించాలని పాడేరు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక తలారిసింగి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ ఎర్పాటు చేసిన నాలుగు జోన్ల, రూట్ల అధికారులు సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు జారీ చేసారు. ప్రిసైడింగ్ అధికారులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి అనుమాన నివృత్తి చేసారు. ఎటువంటి అనుమానాలకైనా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సామగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది హాజరు, రిజర్వ్ సిబ్బంది హాజరు, బస్సులను పరిశీలించారు.సాయంత్రంలోగా - మిగతా3లో



## కేఆర్ఎంబీ సమావేశానికి

# ఏపీ గైర్హాజరు

- స్పందించిన తెలంగాణ అధికారి రాహుల్ బొజ్జా
- రేపు మరోమారు సమావేశం కావాలని నిర్ణయం
- ఏపీ అధికారులు ఉద్దేశపూర్వకంగా హాజరు కాలేదన్న రాహుల్ బొజ్జా
- తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపించాలన్న రాహుల్ బొజ్జా

ప్రజాజ్యోతి అమరావతి

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు చైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్) - మిగతా3లో

## దోషులైన నేతలపై జీవిత కాల నిషేధం



- జీవితకాల నిషేధం అవసరంలేదు.. ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుంది
- దోషులుగా తేలిన నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- రాజకీయ నాయకులపై జీవిత కాల నిషేధం చాలా కఠినమైనది
- సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్ర ప్రభుత్వం
- ఆరేళ్ల నిషేధం సరిపోతుందని సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం



## 'నాపై కేసులన్నీ ఆరోపణలే'

### కృష్ణలంక పోలీస్ స్టేషన్ నుంచి వంశీని జీజీహెచ్‌కి

ప్రజాజ్యోతి విజయవాడ

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రెండో రోజు కస్టడీ ముగిసింది. ఐదు గంటల పాటు ఆయనను పోలీసులు విచారించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ నుంచి వంశీని జీజీహెచ్‌కి పోలీసులు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం మళ్లీ తిరిగి జైలుకు తరలించనున్నారు. విచారణలో భాగంగా వంశీని 20 ప్రశ్నలను పోలీసులు అడిగారు. తనపై ఉన్న కేసులు తప్పుడువేనని వంశీ చెప్పినట్లు సమాచారం. తనపై కేసులు అన్ని ఆరోపణలేనని.. కేసులు ఎందుకు పెడుతున్నారో అందరికీ తెలిసిందేనని చెప్పినట్లు తెలిసింది. కాగా, వంశీ రిమాండ్‌ను మరో 14 రోజుల పాటు - మిగతా3లో

## తమిళంలో మాట్లాడలేకపోతున్నా.. క్షమించండి



- 2024 భాజపాకు చారిత్రాత్మక ఏడాదిగా నిలిచింది
- చాలా ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం
- మహారాష్ట్ర, హరియాణా, దిల్లీ ప్రజలు భాజపాపై విశ్వాసంతో తమకు అధికారం కట్టబెట్టారు
- 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తాం

# వర్క్ ఫ్రమ్ హెూమ్ కల్చర్ మరింత విస్తరణ

- ప్రతి రంగంలోనూ కొత్తకొత్త ఆలోచలనతో ముందుకెళ్తోంది.
- ఏపీ ప్రభుత్వం సెన్సేషనల్ డెసిషన్..
- ఆ పని విధానంపై సర్వే..
- "స్వర్ణాంధ్ర విజన్- 2047, బ్రాండ్ ఏపీ" లక్ష్యంగా దూసుకెళ్తోంది
- పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది
- ఎన్నికల హామీ మేరకు అర్హులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ అవకాశాలు కల్పించేందుకు తాజాగా చర్యలు చేపట్టారు



ప్రజాజ్యోతి అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ప్రతి రంగంలోనూ కొత్తకొత్త ఆలోచలనతో ముందుకెళ్తోంది. "స్వర్ణాంధ్ర విజన్- 2047, బ్రాండ్ ఏపీ" లక్ష్యంగా దూసుకెళ్తోంది. పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది. ప్రతి ఒక్కరికీ ఏదో ఓ మంచి చేయాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి అడుగులు వేస్తున్నారు. ఎన్నికల హామీ మేరకు అర్హులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ అవకాశాలు కల్పించేందుకు తాజాగా చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో వర్క్ ఫ్రమ్ హెూమ్ కల్చర్ మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు వర్క్ ఫ్రమ్ హెూమ్‌కు సంబంధించి తాజాగా సర్వే చేపట్టింది. ప్రతి ఇంట్లో 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్నవారి వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు సేకరిస్తున్నారు. టెక్నికల్ స్కిల్స్, విద్యార్హతలు సహా ప్రస్తుతం చేస్తున్న పనికి సంబంధించిన వివరాలనూ తెలుసుకుంటున్నారు. అలాగే - మిగతా3లో



## మోదీ-జిన్‌పింగ్ కజాన్ భేటీ తర్వాతే ఇరు దేశాల సంబంధాలు మెరుగు

- ఇరు దేశాలు పలు అంశాలపై ఓ అవగాహనకు వచ్చేందుకు ఉపయోగపడింది
- 'అధ్యక్షుడు జిన్‌పింగ్, ప్రధాని మోదీ కజాన్‌లో భేటీ తర్వాత నుంచి నాటి నుంచి ఇరు పక్షాలు చర్చల్లో అంగీకారానికి వచ్చిన అంశాలను బలంగా అమలు చేస్తున్నాయి
- వివిధ స్థాయిల్లో సంప్రదింపులు జరుగుతున్నాయి
- చాలా అంశాల్లో సమష్టిగా అవగాహనకు వచ్చాం"
- చైనా దౌత్యవేత్త

## బెంగళూరు మహానగరంలో నీటికి కటకట



- కొత్త బోర్లు వేయడం కుదరదు!
- బెంగళూరులో వరుసగా మూడో ఏడాది నీటి ఎద్దడి
- ఈసారి వేసవి రాకముందే పడిపోయిన భూగర్భ జలాలు
- రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఐఎస్సీ శాస్త్రవేత్తలు

# ఏంటి బ్రో ఇది..
# ఎల్‌కేజీ,యూకేజీ పిల్లల కొట్లాటలా ఉంది

ంచెన్నై: ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం,బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మధ్య తారా స్థాయికి చేరిన త్రీభాషా సూత్రం వివాదంపై ప్రముఖ హీరో, తమిళగ వెట్రి కళగం (టీవీకే)అధినేత విజయ్ విమర్శలు గుప్పించారు. తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదాన్ని చిన్న పిల్లల కొట్లాటతో పోల్చారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో అత్యధిక అసెంబ్లీ స్థానాల్ని కైవసం చేసుకునే దిశగా, వీలైతే అధికారంలోకి వచ్చేలా టీవీకే అధ్యక్షుడు విజయ్ పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం టీవీకే తొలి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ జాతీయ విద్యావిధానం %- 2020 (చీజూ%-2020) పై మాట్లాడారు. త్రిభాషా సూత్రం ప్రకారం.. రాష్ట్రాలు తప్పనిసరిగా త్రిభాషా (హిందీ, ఇంగ్లిష్, ప్రాంతీయ భాష) సూత్రాన్ని అమలు చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ విధానం అమలు చేయకపోతే కేంద్రం రాష్ట్రాలకు నిధులు కేటాయించమని కేంద్రం ప్రకటించిందంటూ వస్తోన్న



ఆరోపణలపై నవ్వారు. త్రిభాషను అమలు చేయాలని కేంద్రం అనడం.. హిందీ కారణంగానే ఉత్తరాదిలో ప్రాంతీయ భాషల పరిధి తగ్గుతుందని, దాన్ని అమలు చేయబోమని డీఎంకే అనడం ఎల్‌కేజీ, యూకేజీ పిల్లల గొడవలా ఉందని వ్యాఖ్యానించారు. త్రిభాషా సూత్రంపై సోషల్ మీడియాలో డీఎంకే, బీజేపీ చేస్తున్నక్యాంపెయిన్‌ను తప్పుబట్టారు. వీళ్లు సోషల్ మీడియాలో హ్యాష్ ?ట్యాగ్స్‌తో కుటిల రాజకీయం చేస్తున్నారు. ఒకరు డ్యాన్స్ చేస్తుంటే.. మరొకరు పాటపాడుతున్నారు. వీళ్లిద్దరి గొడవ ఎల్‌కేజీ, యూకేజీ పిల్లల కొట్లాటలా ఉంది. సోషల్ మీడియాలో పోరాటం చేస్తూ మనల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఏంటి బ్రో .. ఇది.. చాలా తప్పు బ్రో అని ఎద్దేవా చేశారు. అదే సమయంలో త్రిభాషా విధానాన్ని విజయ్ వ్యతిరేకించారు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. తాము అన్ని భాషలను గౌరవిస్తామని, తమిళనాడు భాషా విధానాన్ని భంగపరిచే ఉద్దేశ్యంతో రాజకీయంగా ఏ భాషనైనా బలవంతంగా రుద్దేందుకు యత్నిస్తే మాత్రం వ్యతిరేకిస్తామన్నారు. త్రిభాష సూత్రం అమలును అంగీకరించకపోతే.. తమిళనాడుకు రావాల్సిన 2 వేల400 కోట్ల నిధులను కేంద్రం నిలిపివేస్తామనడం సరికాదన్నారు. కేంద్రం నుంచి ఆ నిధులను పొందడం తమ హక్కు అని ఆయన అన్నారు. రెండు పార్టీలపై సెటైర్లు వేస్తూ బీజేపీ,డీఎంకేలు.. అవి ఫాసిజం, పాయసం లాంటివి.. వాళ్లు ఫాసిజం, ఫాసిజం, ఫాసిజం అని మాట్లాడుతారు. అవి ఏంటి? పాయసమా? అంటూ సెటైర్లు వేశారు విజయ్.

# కమలం గూటికి శశిధరూర్

**న్యూఢిల్లీ :** మాజీ కేంద్ర మంత్రి శశి థరూర్ కాంగ్రెస్ పార్టీని వీడనున్నారా? కాంగ్రెస్ పార్టీని వీడితే ఆయన ఏ పార్టీలో చేరుతారు..? జాతీయ రాజకీయ వర్గాల్లో ఇప్పుడు ఇదే అంశం హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ హైకమాండ్, శశి థరూర్ మధ్య గ్యాప్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆయన ప్రధాని నరేంద్ర మోదీని మెచ్చుకోవడమే దీనికి కారణమన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే దీనిపై ఆయన కాంగ్రెస్ హైకమాండ్‌కు వివరణ కూడా ఇచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం ఉదయం సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ ఫొటో..ఆయన కాంగ్రెస్‌ను వీడుతారన్న ఊహాగానాలకు మరింత బలం చేకూర్చేలా ఉంది. కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత పీయూష్ గోయల్‌తో దిగిన ఫొటోను సోషల్ మీడియాలో థరూర్ షేర్ చేశారు. ఈ ఫొటోలో బ్రిటీష్ ట్రేడ్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ జొనాథన్ రెనాల్డ్స్ కూడా ఉన్నారు. ఈ ఫొటోతో శశి థరూర్ రాజకీయ భవితవ్యానికి సంబంధించిన ఊహాగానాలు జోరందుకున్నాయి. శశి థరూర్ బీజేపీలో



చేరుతారన్న ప్రచారం జరుగుతోంది.పార్టీలో తన పాత్ర ఏంటో స్పష్టం చేయాలని శశి థరూర్ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కోరారు. అయితే రాహుల్ గాంధీతో జరిగిన చర్చల్లో ఈ విషయంలో శశి థరూర్‌కి స్పష్టత రాలేదని తెలుస్తోంది. తాను పార్టీ కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని.. వద్దు అనుకుంటే తనకు ప్రత్యామ్నాయం కూడా ఉందంటూ శశి థరూర్ రెండ్రోజుల క్రితం కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రధాని మోదీ అమెరికా పర్యటనను మెచ్చుకోవడంతో పాటు కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వాన్ని కొనియాడుతూ థరూర్ వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. తాజా పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయోనన్న అంశం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.ఎంపీ శశి థరూర్ వరుసగా నాలుగు సార్లు కేరళలోని తిరువనంతపురం లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిథ్యంవహిస్తున్నారు. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కోసం పట్టుబడుతూ 2002 అక్టోబర్‌లో జరిగిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో శశి థరూర్ పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో మల్లికార్జున ఖర్గేపై పోటీ చేసి ఆయన ఓడిపోయారు. గాంధీ కుటుంబం మద్దతుతో ఆ ఎన్నికల్లో మల్లికార్జున ఖర్గే విజయం సాధించారు. నాటి ఎన్నికల్లో ఖర్గేకు 7,897 ఓట్లు దక్కగా.. శశి థరూర్ కేవలం 1,072 ఓట్లు సాధించారు.

# తమిళంలో మాట్లాడలేకపోతున్నా..క్షమించండి

**ఇంటర్నెట్ డెస్క్:** జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు- కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళం అని పేర్కొన్నారు. అటువంటి గొప్ప భాషలో మాట్లాడలేకపోతున్నందుకు తనను క్షమించాలని ఆయన అక్కడి ప్రజలను కోరారు. అధికార డీఎంకే ప్రభుత్వంపై ఈ సందర్భంగా విరుచుకుపడ్డారు. 2026 ఎన్నికల్లో దేశ వ్యతిరేక పార్టీ అయిన డీఎంకే ఓటమి పాలవుతుందని.. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 2024 భాజపాకు చారిత్రాత్మక ఏడాదిగా నిలిచిందని షా అన్నారు. అదే ఏడాది నరేంద్ర మోదీ మూడో సారి ప్రధానిగా ఎన్నికయ్యారని.. చాలా ఏళ్ల తర్వాత అంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మహారాష్ట్ర, హరియాణా, దిల్లీ ప్రజలు భాజపాపై విశ్వాసంతో తమకు అధికారం కట్టబెట్టారని అన్నారు. కుటుంబ రాజకీయాలను, అవినీతిని అంతం చేస్తూ.. 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రూ.కోట్లు కుమ్మరించినా హిందీని ఆమోదించం**

జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. అయితే తాము ద్వి భాషా సూత్రానికే కట్టుబడి



ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఇదే విషయంపై తమిళనాడు సీఎం స్టాలిన్ స్పందిస్తూ...'తమిళ భాషకు, ప్రజలకు, రాష్ట్రానికి నష్టం కలిగించే చర్యలను అనుమతించేది లేదు' అని స్పష్టం చేశారు. దీనిపై తమిళనాడు నేతలకు, కేంద్రానికి మధ్య వాగ్యుద్ధం కొనసాగుతోన్న వేళ తమిళ భాషను కీర్తిస్తూ అమిత్ షా ప్రసంగించడం గమనార్హం.

తమిళనాడు సీఎంకు అమిత్ షా కౌంటర్..

కేంద్రం నిధుల కేటాయింపు విషయంలో అన్యాయంగా వ్యవహరిస్తోందన్న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు (ఫిబ్రవరి 26) తోసిపుచ్చారు. అంతేకాదు 2014 నుంచి 2024 వరకు మోదీ ప్రభుత్వం తమిళనాడుకు రూ. 5,08,337 కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. తమిళనాడు కోయంబత్తూరులో బీజేపీ కార్యాలయ ప్రారంభోత్సవం, తిరువన్నమలై, రామనాథపురంలో మరో రెండు జిల్లా కార్యాలయాల ఇ-ప్రారంభోత్సవంలో షా మాట్లాడిన క్రమంలో పేర్కొన్నారు.

కేంద్రం చేతిలో తమిళనాడు అన్యాయానికి గురైందని సీఎం ఎప్పుడు అంటుంటారని, కానీ అది నిజం కాదని అమిత్ షా స్పష్టం చేశారు. యూపీఏ, ఎన్డీఏ హయాంలో పంపిణీ చేసిన నిధులను పోల్చి చూసుకుంటే అసలు నిజమైన అన్యాయం, ఎవరు చేశారో తెలుస్తుందని షా వెల్లడించారు. 2025 ఏడాది ఢిల్లీలో విజయంతో ప్రారంభమైందని, 2026లో తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వంతో ముగుస్తుందని అమిత్ షా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తమిళనాడులో డీఎంకే జాతి వ్యతిరేక ప్రభుత్వాన్ని అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అందరూ సిద్ధం కావాలని అమిత్ షా సూచించారు. తమిళనాడులో ఏర్పాటు చేయబోయే ప్రభుత్వం కొత్త శకానికి నాంది పలుకుతుందని, ఇక్కడ బంధుప్రీతి దుకాణం మూసివేస్తామని, అవినీతి శాశ్వతంగా అంతమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో తమిళనాడులో శాంతిభద్రతల పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉందన్నారు. అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో కూడా మహిళలకు భద్రత లేదన్నారు. 700 రోజులు గడిచినా, వెంగైవాయల్ కేసులో నిందితులను అరెస్టు చేయలేదన్నారు. డీఎంకే నాయకులందరూ అవినీతి కేసుల్లో మాస్టర్స్ డిగ్రీ చేశారని ఎద్దేవా చేశారు అమిత్ షా. అంతేకాదు డీలిమిటేషన్‌పై స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయంగా లబ్ధి పొందేందుకేనన్నారు.

# జమ్మూ కశ్మీర్‌లో మళ్లీ రెచ్చిపోయిన ఉగ్రవాదులు

**శ్రీనగర్ :** జమ్మూ కశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. రాజౌరీ జిల్లాలోని నియంత్రణ రేఖ సమీపంలో ఆర్మీ జవాన్లను తీసుకు వెళ్తున్న ట్రక్‌ను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అయితే ఈ కాల్పుల్లో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు. బుధవారం సుందర్‌బనీ సెక్టార్‌లో పాల్ గ్రామం వద్ద ఈ ఘటన చోటు చేసుకుందని వారు వివరించారు. అటవీ ప్రాంతంలో నక్కిన ఉగ్రవాదులు ఈ కాల్పులు జరిపారని చెప్పారు. ఈ ప్రాంతం నుంచే జమ్మూ కశ్మీర్‌లోకి ఉగ్రవాదులు చొరబడతారని ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు. మరోవైపు భద్రతా దళాలు సైతం అదే సమయంలో ఉగ్రవాదులపైకి ఎదురు కాల్పులకు దిగాయన్నారు. ఈ కాల్పుల ఘటనపై ఆర్మీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. హుటాహుటిన భద్రత దళాలు రంగంలోకి దిగాయి. అందులోభాగంగా ఆ ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం గాలింపుతోపాటు తనిఖీ కార్యక్రమాన్ని ముమ్మరం చేసినట్లు ఆర్మీ అధికారులు పేర్కొన్నారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలోని పార్టీలు ఘన విజయం సాధించాయి. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లీలో



రాష్ట్రపతి భవన్‌లో ప్రధానిగా మోదీతోపాటు ఆయన కేబినెట్ మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతోంది. అదే సమయంలో జమ్మూ కశ్మీర్‌లో రియాసీ జిల్లాలోని శివ్ ఖోడీ ఆలయాన్ని సందర్శించుకొని.. కాట్రాకు యాత్రికులతో వెళు_న్న బస్సుపై పోని ప్రాంతంలోని తెర్యాత్ గ్రామం వద్ద ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కాల్పుల నుంచి తప్పించేందుకు డ్రైవర్.. బస్సు వేగాన్ని పెంచాడు. దీంతో ఆ బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో పదిమంది యాత్రికులు అక్కడికక్కడే మరణించగా.. మరో 33 ప్రయాణికులు గాయపడ్డారు. ఆ నాటి నుంచి జమ్మూ కశ్మీర్‌లో ఎక్కడో అక్కడ ఉగ్రవాదులు కాల్పులకు తెగబడుతున్నారు. ఈ నేపథ్యంలో పలువురు మరణిస్తున్నారు. మరోవైపు గతేడాది జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అది కూడా ఆర్టికల్ 370 రద్దు అనంతరం ఈ ఎన్నికలు జరగడంతో.. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి ఓటర్లు పట్టం కట్టారు. దీంతో ఆ పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇంకోవైపు జమ్మూ కశ్మీర్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం ఏర్పాటైనా.. అడపాదడపా ఉగ్రవాదులు రెచ్చి పోతుండడం పట్ల ఆ రాష్ట్ర ప్రజలు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## దోషులైన నేతలపై జీవిత కాల నిషేధం



**న్యూఢిల్లీ :** వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవిత కాల నిషేధం చాలా కఠినమైనదని, ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల అనర్హత సరిపోతుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భారత అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల నిషేధం సరిపోదని, క్రిమినల్ కేసులు ఉన్న రాజకీయ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని కోరుతూ అశ్విని ఉపాధ్యాయ్ అనే న్యాయవాది పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం కేంద్రం అభిప్రాయం కోరింది. ఈ నేపథ్యంలో కేంద్రం ఈరోజు సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. జీవితకాల నిషేధం అత్యంత కఠిన చర్య అని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల నిషేధం సరిపోతుందని అఫిడవిట్‌లో పేర్కొంది. క్రిమినల్ కేసులలో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాలం నిషేధం విధించాలా? ఆరేళ్ల నిషేధం విధించాలా? అనేది పార్లమెంటు పరిధిలోని అంశమని కేంద్రం తన అఫిడవిట్‌లో పేర్కొంది. పార్లమెంటు ఇప్పటికే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆరేళ్ల నిషేధం విధించిందని సుప్రీంకోర్టుకు తెలిపింది. సుప్రీంకోర్టు తుది నిర్ణయాన్ని వెలువరించాల్సి ఉంది.

## బెంగళూరు మహానగరంలో నీటికి కటకట...



భారతదేశ ఐటీ రాజధానిగా పేరుపొందిన బెంగళూరు మహానగరంలో మరోసారి నీటి ఎద్దడి పరిస్థితులు కనిపిస్తున్నాయి. వేసవి సమీపిస్తున్న సమయంలో భూగర్భ జలాల మట్టం మరింత పడిపోవడం అధికారులకు ఆందోళన కలిగిస్తోంది. గతంలోనూ బెంగళూరులో నీటికి కటకట ఏర్పడినా, ఈసారి వేసవి రాకముందే... నీటి కొరత పరిస్థితులు ఏర్పడ్డాయి. దాంతో, బెంగళూరు వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (బీడబ్ల్యూఎస్ఎస్ బీ) కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలో కొత్తగా బోర్లు వేయడంపై నిషేధం విధించింది. పరిస్థితులను మరింతగా అంచనా వేసి, కొత్త బోర్లు తవ్వడంపై ఏడాది పొడవునా నియంత్రణ చేపడతామని బీడబ్ల్యూఎస్ఎస్ బీ వెల్లడించింది. తమ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఎవరైనా బోర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. భూగర్భ జలాల మట్టం పడిపోవడం బెంగళూరులో ఇది వరుసగా మూడో ఏడాది. బెంగళూరు నీటి ఎద్దడి పరిస్థితులపై అధ్యయనం చేసిన ఐఐఎస్సీ సైంటిస్టులు కూడా రెడ్ అలర్ట్ జారీ చేశారు. కొత్త బోర్లు తవ్వుకుంటామంటూ ఇటీవల లెక్కకు మిక్కిలిగా దరఖాస్తులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఐఐఎస్సీ శాస్త్రవేత్తల సిఫారసులను పరిగణనలోకి తీసుకుని వాటర్ బోర్డు నిషేధం నిర్ణయం తీసుకుంది.

## మోదీ-జిన్‌పింగ్ కజాన్ భేటీ తర్వాతే
## ఇరు దేశాల సంబంధాలు మెరుగు



ఇంటర్నెట్ డెస్క్: కజాన్‌లో గతేడాది భారత ప్రధాని మోదీ - చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య భేటీ జరిగిన తర్వాతే ఇరు దేశాల సంబంధాలు కొంత మెరుగయ్యాయి. ఈ విషయాన్ని చైనా దౌత్యవేత్త షు ఫిహాంగ్ ధ్రువీకరించారు. వాస్తవానికి ఇరు దేశాధినేతల భేటీ తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బీజింగ్‌లో పర్యటనతో ఇరు దేశాలు పలు అంశాలపై ఓ అవగాహనకు వచ్చేందుకు ఉపయోగపడిందన్నారు. తాజాగా విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, చైనా మంత్రి వాంగ్‌యి మధ్య భేటీ అనంతరం ఫిహాంగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. జీ20 సహా ఇతర కీలక వేదికలపై ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని పేర్కొన్నారు. "అధ్యక్షుడు జిన్‌పింగ్, ప్రధాని మోదీ కజాన్‌లో భేటీ తర్వాత నుంచి నాటి నుంచి ఇరు పక్షాలు చర్చల్లో అంగీకారానికి వచ్చిన అంశాలను బలంగా అమలు చేస్తున్నాయి. వివిధ స్థాయిల్లో సంప్రదింపులు జరుగుతున్నాయి. చాలా అంశాల్లో సమష్టిగా అవగాహనకు వచ్చాం" అని 3వ ఇండో-చైనా యూత్ డైలాగ్ వద్ద ఫిహాంగ్ ఓ ఆంగ్ల వార్తా పత్రిక వద్ద వ్యాఖ్యానించారు. మోదీ, జిన్‌పింగ్ 2024 బ్రిక్స్ సదస్సు సందర్భంగా కొద్దిసేపు భేటీ అయ్యారు. ఇరు దేశాలు తూర్పు లద్దాఖ్‌లో ఉద్రిక్తతలు చల్లార్చుకొని బలగాలను వెనక్కి రప్పించాలని నిర్ణయించారు. తాజాగా జైశంకర్, వాంగ్‌యీ భేటీలో కూడా పరస్పర విశ్వాసం పెంపొందించుకొనే చర్యలు చేపట్టాలని, సంయుక్తంగా సరిహద్దుల్లో శాంతిని కాపాడాలని నిర్ణయించారు. మరోవైపు, ఈ ఏడాది చివర్లో చైనా షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) చైనా ఆతిథ్యం ఇవ్వనుంది. దీనిలో ప్రధాని మోదీ పాల్గొంటారని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యూరేషియన్ బ్లాక్‌లో భారత్ పాత్రను ఫిహాంగ్ ప్రశంసించారు. న్యూదిల్లీతో కలిసి పనిచేయడానికి బీజింగ్ సిద్ధంగా ఉందన్నారు.

# ఎన్నికల ఫైటింగ్‌కు రెడీ..

-మొదటిపేజీ తరువాయి

సబంధిత పోలింగ్ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది చేరుకోవాలని, బుధవారం ఉదయం 8 గంటలకే పోలింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. ఓటరు వద్ద గల ఫోటో గుర్తింపు కార్డు పరిశీలించాకనే బ్యాలెట్ పేపర్ అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కే. పద్మలత, జోనల్ అధికారులు, రూట్ అధికారులు, పోలింగ్ నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల ఫైటింగ్‌కు రెడీ..**

చేతులెత్తేసిన వైసీపీ.. టీడీపీకి పోటీ ఎవరంటే..

ఏపీలో కృష్ణా గుంటూరు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఎన్నికల నిర్వహణకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. కృష్ణా జిల్లా, మచిలీపట్నం నోబుల్ కళాశాల నుంచి ఎన్నికల సామాగ్రిని పొలింగ్ కేంద్రాలకు అధికారులు పంపుతున్నారు. నోబుల్ కాలేజీ నుంచి అవనిగడ్డ, మచిలీపట్నం పెడన నియోజకవర్గాలకు ఎన్నికల సామాగ్రిని తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో పొలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. నోబుల్ కాలేజీ వద్ద పోలీసులకు ఆ శాఖ ఉన్నతాధికారులు ఎన్నికల డ్యూటిలు వేస్తున్నారు. పొలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలకు కూడా ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు అధికారులు పటిష్ట బందోబస్తు నడుమ తరలిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామకు ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రిని అధికారులు పంపిణి చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది నందిగామ ఆర్డివో కార్యాలయకు చేరుకుంది. నందిగామ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. నందిగామ నియోజకవర్గంలో 12 బూత్‌లు, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 10 బూత్‌లు ఏర్పటు చేశారు. నందిగామ నియోజకవర్గంలో 12 బూత్‌లలో 8,958 ఓటర్లు తమ ఓటు హక్కును వినిమెగించుకోనున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో మొత్తం 10 బూత్‌లలో 6,975 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పటు చేశారు. కాగా ఈ నెల 27న (గురువారం) జరిగే రెండు పట్టభద్రులు, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నాం. గుంటూరు-కృష్ణా, ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు, విశాఖ-విజయనగరం, శ్రీకాకుళం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరగనుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో మొత్తం 6,62,100 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. ఈ రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో 60 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 939 పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రుల నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 10 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 22,493 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దీని కోసం ఉత్తరాంధ్ర జిల్లాల్లో 123 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. కొత్త జిల్లాల ప్రాతిపదికన మొత్తం 17 జిల్లాల్లో పోలింగ్ కేంద్రాలు విస్తరించి ఉన్నాయి. పోలింగ్ కోసం 8,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశాం' అని వివేక్ యాదవ్ తెలిపారు. కూటమి అభ్యర్థులకు మద్దతు.. పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వనున్నట్లు నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్దిక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 'ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్య ఓట్లు వేయాలి. ఇప్పటికే డీఎస్సీ ప్రక్రియ చేపట్టారు. రెండేళ్లుగా ఆగిపోయిన కానిస్టేబుళ్ల దేహధారుఢ్య పరీక్షలు నిర్వహించారు. నిరుద్యోగులు, యువతకు కూటమి ప్రభుత్వంలోనే మేలు జరుగుతుంది' అని సిద్దిక్ అన్నారు. కాగా, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ఘట్టం మంగళవారంతో ముగిసింది. ఎలాంటి కవ్వింపులు, దూషణలు, ఆరోపణాస్త్రాలు లేకుండా పట్టభద్రులు హుందాగా వ్యవహరించారు.



# 'ప్రధాన ప్రతిపక్ష గుర్తింపుపై చంద్రబాబు సర్కార్ నిరంకుశ వైఖరి'


**తాడేపల్లి:** ప్రజాస్వామ్య స్పూర్తికి తూట్లు పొడుతూ అసెంబ్లీలో అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపునే ఇవ్వకుండా, ప్రశ్నించే గొంతు వినిపించకుండా కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు. ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అంటే ఏదో రాజకీయపరమైన హెూదాగా కూటమి పార్టీలు విషప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అనేది ఒక బాధ్యత, దీనివల్ల అసెంబ్లీలో ఎక్కువ సమయం ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు ఉండే అవకాశం వైఎస్సార్‌సీపీకి దక్కుతుందన్నారు. దీనిని కూడా వక్రీకరించడం దుర్మార్గమన్నారు.

ఇంకా ఆయన ఏమన్నారంటే..

ఏపీ అసెంబ్లీలో నాలుగు పార్టీలు ఉంటే, దానిలో మూడు పార్టీలు ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నాయి. మిగిలిన వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాల్సి ఉంది. పార్లమెంట్ చట్టం 1977 ప్రకారం సభలో సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రధాన ప్రతిపక్షంను గుర్తించాలి. కూటమి ప్రభుత్వం దీనిని ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును వైఎస్సార్‌సీపీ కోరుతుంటే దీనిని రాజకీయం చేయడం దుర్మార్గం. దీనిపై కూటమి పార్టీలు చేస్తున్న ఈ విమర్శలను చూసి ప్రజాస్వామికవాదులే ఆశ్చర్యపోతున్నారు.

**ప్రజా సమస్యలను ప్రస్తావించకుండా అడ్డుకుంటున్నారు**

తొమ్మిది నెలల కూటమి పాలనపై ఇప్పటికే ప్రజల నుంచి




పెద్ద ఎత్తున వ్యతిరేకత ప్రారంభమైంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎక్కడా నెరవేర్చడం లేదు. మరోవైపు గ్రూప్-2 నిరుద్యోగులు, మిర్చి రైతులు, విద్యుత్ చార్జీల భారాన్ని మోయలేని ప్రజలు బాహాటంగానే ప్రభుత్వం మీద తమ నిరసనను తెలియచేస్తున్నారు. వీటన్నింటినీ ప్రజల పక్షాన ఎక్కడ వైఎస్సార్‌సీపీ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎండగడుతుందోననే భయంతోనే కూటమి ప్రభుత్వం ఉంది. న్యాయంగా వైఎస్సార్‌సీపీకి దక్కాల్సిన ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును దూరం చేస్తూ, ప్రజా సమస్యలపై ఎక్కడ వైఎస్సార్‌సీపీ తమను ప్రశ్నిస్తుందోనని కంగారుపడుతోంది. ప్రతిపక్షంగా అడిగే ప్రశ్నలకు అసెంబ్లీలో సమాధానం చెప్పుకోలేని నిస్సహాయ స్థితిలో కూటమి ప్రభుత్వం ఉంది. తమ పాలనా వైఫల్యాలను ప్రజాగొంతుకగా వైఎస్సార్‌సీపీ సభలో వినిపిస్తే తట్టుకోలేమనే ఉద్దేశంతోనే ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును నిరాకరిస్తున్నారు.

**ప్రధాన ప్రతిపక్షంగా శాసనమండలిలో పోరాడుతున్నాం**

శాసనమండలిలో ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షంగా వైఎస్సార్‌సీపీ అనేక ప్రజా సమస్యలపై మాట్లాడుతోంది. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు ఉండటం వల్ల వైఎస్సార్‌సీపీ సభ్యులకు ఎక్కువ సమయం లభిస్తోంది. తాజాగా వైస్ చాన్సలర్ల బలవంతపు రాజీనామాలపై ప్రభుత్వాన్ని నిలదీయడంతో సమాధానం చెప్పలేక కూటమి ప్రభుత్వం కంగారు పడింది. గవర్నర్ ప్రసంగంలో మాట్లాడించిన మాటలు, చెప్పించిన అబద్ధాలపై నిలదీయడంతో అధికారపక్షం నీళ్ళు నమిలింది. తమ తప్పులను ఒప్పుకోవాల్సిన పరిస్థితిలో పడింది. ప్రజాస్వామ్యంలో అధికారపక్షానికి ఎంత బాధ్యత ఉంటుందో, ప్రధాన ప్రతిపక్షంకు అంతకంటే ఎక్కువ బాధ్యత ఉంటుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తెలుగుదేశానికి ప్రతిపక్షంగా చట్టసభల్లో మాట్లాడేందుకు ఎంతో సమయం లభించింది. సభలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా చర్చలు జరిగితే వాటిని అర్థమవంతమైనవని అంటారా? ప్రధాన ప్రతిపక్షంగా ప్రశ్నించే వాటికి ధీటుగా సమాధానం చెప్పగలిగితేనే కూటమి ప్రభుత్వ పాలనా సామర్థ్యం ప్రజలకు తెలుస్తుంది. ఇటువంటి సంప్రదాయాలకు తిలోదకాలు ఇస్తూ, అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపే లేకుండా, ప్రశ్నించేవారే లేకుండా ఏకపక్షంగా పాలనను సాగించాలని అనుకోవడం నిరంకుశత్వం అవుతుంది. సంఖ్యాబలం రీత్యా మాకే ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు వస్తుందంటే, జనసేన పార్టీ కూటమి ప్రభుత్వం నుంచి బయటకు వచ్చి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాలి.

# జీవీరెడ్డి బాటలో మరింత మంది...?

**విజయవాడ :** టీడీపీ అధిష్టానంపై కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారా? ధిక్కార స్వరం వినిపించే సమయం కోసం ఎదురు చూపుల్లో ఉన్నారా? ఆ ప్రభావమే జీవీ రెడ్డి రాజీనామాతో బహిర్గతమైందా? వైసీపీ దారిలో టీడీపీ వెళ్తుందని కార్యకర్తల కామెంట్స్ వెనుక అసలు కారణం ఏమిటి? పాలన తప్ప కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్న విమర్శలలో వాస్తవమెంతఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా జీవీ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. టీడీపీ అధికారంలో లేని సమయంలో వైసీపీ తన విమర్శలతో ముచ్చెమటలు పట్టించిన వారిలో జీవీ రెడ్డి ఒకరు. జీవీరెడ్డి లైన్ దాటకుండా విమర్శలు గుప్పిస్తారని, అదే ఆయనకు పార్టీలో సుస్థిర స్థానం కల్పించిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అందుకే సీఎం చంద్రబాబు కూడా జీవీరెడ్డికి ప్రాధాన్యత కల్పిస్తూ, ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా నియమింపజేశారు. అలా భాధ్యతలు స్వీకరించారో లేదో ఛైర్మన్ స్థాయిలో ఆయన పూర్తి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఈ దశలో ఎండీగా ఉన్న దినేష్ ఐఏఎస్ కు జీవీ రెడ్డికి విభేధాలు వచ్చాయని టాక్. అందుకే నిరంతరం ఏపీ ఫైబర్ నెట్ వార్తల్లో నిలుస్తూ వచ్చింది.ఆ విభేధాల కారణంగానే జీవీ రెడ్డి రాజీనామా చేశారన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ ఇక్కడ అందరికీ వస్తున్న ఏకైక డౌట్ ఒక్కటేనట. ఏపీ ఫైబర్ నెట్ లో వివాదం ఉంటే, చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి. కానీ ఏకంగా టీడీపీ సభ్యత్వానికి కూడా జీవీ రాజీనామా చేయడమే సంచలనంగా మారింది. ఇదే టీడీపీకి పెద్ద మైనస్ అయిందని విశ్లేషకుల అభిప్రాయం. జీవీ రాజీనామా చేసిన వెంటనే వైసీపీ పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుందని అందరూ భావించారు. కానీ ఇక్కడ అంతా వ్యతిరేకంగా సాగింది. టీడీపీకి కరడుగట్టిన సైనికులు సోషల్ మీడియాలో మంచి పని చేశారు జీవీ రెడ్డి అన్నా అంటూ మారుమ్రోగించారు. అంతేకాదు టీడీపీకి వైసీపీ గతేనంటూ సీరియస్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ కామెంట్స్ వెనుక పెద్ద కారణమే ఉందట.రెడ్డి లాంటి నిజాయితీ పరుడైన నాయకుడికి పార్టీ అండగా ఉండలేదన్నది కార్యకర్తల మనోగతం. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు తీరున జీవీ రాజీనామాతో అధిష్టానం అలర్ట్ అయినా అప్పటికే జరిగే నష్టం జరిగిందని కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఎండీ దినేష్ ను బదిలీ చేసినప్పటికీ, ఇదే పని ముందే చేసి ఉంటే జీవీ రాజీనామా ఉండదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక టీడీపీ అధిష్టానం కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, వైసీపీ దారిలో నడుస్తుందని పలువురు తెలుగు తమ్ముళ్లు బాహాటంగానే విమర్శిస్తున్నారుపార్టీ క్యాడర్ పట్టించుకోకనే వైసీపీకి 11 సీట్లు దక్కాయన్న విషయాన్ని జగన్ ఆలస్యంగా గుర్తించారని, అధికారంలో ఉన్న టీడీపీ మాత్రం నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని లేకుంటే పెను ప్రమాదమే పొంచి ఉందన్న టాక్ నడుస్తోంది. పాలన ఒక్కటే కాదు, పార్టీని కాపాడుకోవాలని టీడీపీ అధిష్టానానికి క్యాడర్ సూచిస్తోంది. జీవీ రాజీనామా పెద్ద మైనస్ గా పేర్కొంటున్న తెలుగు తమ్ముళ్లు, ఇప్పటికైనా అధిష్టానంపై సోషల్ మీడియా వేదికగా ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. మరి క్యాడర్ ను నచ్చజెప్పుకొనే ప్రయత్నాలు టీడీపీ అధిష్టానం చేస్తుందా? లేక సైలెంట్ గా జరిగే పరిణామాలను చూస్తూ ఉంటుందా అన్నది ముమ్ముందు తెలియాల్సి ఉంది.

## వర్క్ ఫ్రమ్ హెూమ్ కల్చర్ మరింత విస్తరణ

-మొదటిపేజీ తరువాయి

వారికి వర్క్ ఫ్రమ్ హెూమ్ ఉద్యోగాలపై ఆసక్తి ఉందా, లేదా? అనే అంశాలనూ ఆరా తీస్తున్నారు. ఇప్పటికే వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ వర్క్ ఫ్రమ్ హెూమ్‌లో ఉన్నవారి వివరాలు సైతం సేకరిస్తున్నారు. వారికి ఉన్న ఇబ్బందులు ఏంటి?, వర్క్ ఫ్రమ్ హెూమ్‌లో వచ్చే సమస్యలు ఏంటి? అనే అంశాలనూ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు సైతం ఏపీ సర్కార్ సిద్ధం అవుతోంది. ఒకే ప్రాంతంలో వర్క్ ఫ్రమ్ హెూమ్ చేస్తున్న 20 నుంచి 25 మందికి కలిపి సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రైవేటు భవనాలు అందుబాటులో ఉన్నాయా, లేదా? అనే అంశాన్నీ పరిశీలిస్తోంది. కాగా, మార్చి 10 వరకూ సర్వే చేసి అనంతరం డేటాను ప్రభుత్వానికి పంపనున్నారు ఉద్యోగులు. సర్వే రిపోర్టు వచ్చిన తర్వాత రాష్ట్ర యువతకు మరిన్ని వర్క్ ఫ్రమ్ హెూమ్ అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు సర్కార్ కృషి చేయనుంది. సర్వే అనంతరం ప్రముఖ కంపెనీలతో సమావేశమై వర్క్ ఫ్రమ్ హెూమ్ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు రచించనుంది. ఈ మేరకు బ్రాండ్ బ్యాండ్ కనెక్టివిటీ, స్పీడ్ ఇంటర్నెట్, తగిన వసతి కల్పనపైనా దృష్టి సారిస్తోంది. సర్వే తర్వాత వర్క్ ఫ్రమ్ హెూమ్‌కు ఎక్కువ మంది ఆసక్తి చూపితే ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది.

## కేఆర్ఎంబీ సమావేశానికి ఏపీ గైర్హాజరు...

-మొదటిపేజీ తరువాయి

అనిల్ కుమార్ పాల్గొన్నారు. నేటి సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి అధికారులు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో రేపు మరోమారు సమావేశం కావాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంపై రాహుల్ బొజ్జా స్పందించారు. సమావేశం ఏర్పాటు చేస్తే ఏపీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే హాజరు కాలేదని ఆరోపించారు. తన వాదనలను రికార్డు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కోరారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి మే వరకు తమకు 55 టీఎంసీల నీరు కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరగా, తమకు 63 టీఎంసీల నీరు కావాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది.

## 'నాపై కేసులన్నీ ఆరోపణలే'

-మొదటిపేజీ తరువాయి

పొడిగిస్తూ ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. టీడీపీ కార్యాలయంలో పనిచేసే సత్యవర్ధన్‌ను బెదిరించి, కిడ్నాప్ చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో వంశీకి జ్యుడీషియల్ రిమాండ్ ముగిసింది. దీంతో వంశీతో పాటు మరో నలుగురిని పోలీసులు మంగళవారం వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వీరికి మార్చి 11 వరకు రిమాండ్‌ను పొడిగించారు.

అనంతరం పోలీసులు వంశీతో పాటు మరో నలుగురికి వైద్యపరీక్షలు నిర్వహించి జైలుకు తరలించారు. కాగా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, ఆయన అనుచరులే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అక్రమ కేసుల పరంపరను కొనసాగిస్తోంది. తాజాగా స్థలం కబ్జా పేరుతో మంగళవారం మరో కేసును గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేశారు.

వల్లభనేని వంశీపై మరో రెండు కేసులు..

అమరావతి: వైఎస్సార్‌సీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఏపీ సిట్ పోలీసులు షాక్ ఇచ్చారు. అతనిపై మరో రెండు కేసులు నమోదు చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో రైతులకు ప్రభుత్వం అందించిన పరిహారం అందించకుండా 128 మంది రైతులను మోసం చేయడంపై కేసు నమోదు చేశారు. అలాగే తెలప్రోలుకు చెందిన శ్రీధర్ రెడ్డి వివాదం సెట్టిల్మెంట్‌లో పొలం రిజిస్ట్రేషన్ చేయిస్తానంటు భూమిని కబ్జా చేసినందుకు వంశీ ఆయన అనుచరులుపై మరో కేసు నమోదు అయింది. సీట్ ఏర్పాటు తరువాత నిన్న ఒక్క రోజే గన్నవరం నియోజకవర్గంలో వంశీ ఆయన అనుచరులుపై మొత్తం మూడు కేసులు నమోదు నమోదయ్యాయి. వంశీపై నమోదైన కేసుల అన్ని సీట్‌కు ఇవ్వాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు.

పోలీసుల విచారణలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ 'అదుర్స్' సినిమా చూపించారు. వంశీనే నిర్మించిన అదుర్స్ సినిమాలో హీరో కొన్ని సందర్భాల్లో 'తెలీదు.. గుర్తులేదు.. మరిచిపోయా' అని సమాధానాలు చెబుతాడు. ఈ డైలాగులనే పోలీసులు అడిగిన ప్రశ్నలకు.. "తెలీదు, గుర్తులేదు, మరచిపోయా" అని జవాబులు ఇచ్చినట్టు సమాచారం. గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో ఫిర్యాదుదారుడిగా ఉన్న ముదునూరి సత్యవర్ధన్‌ను బెదిరించి, కిడ్నాప్ చేసిన కేసులో ప్రధాన నిందితుడు వల్లభనేని వంశీమోహన్, ఏడో నిందితుడు వెలినేని వెంకట శివరామకృష్ణప్రసాద్, ఎనిమిదో నిందితుడు నిమ్మ లక్ష్మీపతిని విజయవాడ జిల్లా జైలు నుంచి పోలీసులు మంగళవారం ఉదయం కస్టడీకి తీసుకున్నారు. ముందుగా ముగ్గురు నిందితులకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం అక్కడి నుంచి కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. ముగ్గురు నిందితులను విచారించడానికి ముగ్గురు ఏసీపీలు రంగంలోకి దిగారు. వల్లభనేని వంశీని సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదర్ విచారించారు. శివరామకృష్ణప్రసాద్‌ను ట్రాఫిక్ ఏసీపీ వంశీధర్‌గౌడ్, లక్ష్మీపతిని సీసీఎస్ ఏసీపీ వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. ఒక్కొక్క అధికారి ఒక్కొక్క నిందితుడికి సుమారు 30 ప్రశ్నలు సంధించారు. రెండు గంటల పాటు వారిని విచారించారు. కాగా.. విచారణాధికారి అడిగిన ప్రశ్నలకు కొన్నింటికి మాత్రమే వంశీ సమాధానాలు చెప్పారు. చాలా వాటికి అబద్ధాలు చెప్పారని విచారణాధికారులు భావిస్తున్నా రు. సత్యవర్దన్ తనకు తెలియదని ముందుగా సమాధానమిచ్చారు.

**కస్టడీని రద్దు చేయండి: కోర్టులో మెమో**

మరోవైపు వంశీ మూడు రోజుల కస్టడీని రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మంగళవారం మెమో దాఖలైంది. నిందితుల తరఫు న్యాయవాది తానికొండ చిరంజీవి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానంలో ఆ మెమో దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం నిందితులను విచారించే ప్రదేశం ముందుగా వారి తరఫున న్యాయవాదులకు తెలియజేయాలని, విచారణ సమయంలో మూడు నుంచి నాలుగుసార్లు నిందితులతో న్యాయవాదులు మాట్లాడుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ విషయాలను దర్యాప్తు అధికారులు తమకు తెలియజేయలేదని, అందువల్ల పోలీసు కస్టడీని రద్దు చేయాలని కోరారు.

**భోజనం వద్దు.. నీళ్లు చాలు**

కాగా పోలీసుల విచారణ సమయంలో ఆహారం ముట్టుకోవడానికి వంశీ ఇష్టపడలేదని తెలిసింది. వంశీని విచారిస్తున్న ఏసీపీ దామోదర్ మధ్యాహ్న సమయంలో భోజనం చేయమని అడిగారు. తాను భోజనం చేయనని వంశీ సమాధానం ఇచ్చారు. ఏసీపీ రెండు, మూడుసార్లు అడిగినా ఆయన ఇదే సమాధానం చెప్పారు. ఉదయం నుంచి సాయం త్రం వరకు పలుమార్లు కాఫీ, టీ తాగుతారా.. అని అడిగినా వద్దని జవాబిచ్చారు. తాగడానికి నీళ్లు మాత్రం ఇవ్వమని కోరారు. మిగిలిన ఇద్దరు నిందితులు భోజనాలు చేశారు. జైలు నుంచి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు వంశీని గేటు బయటకు తీసుకురాగానే అక్కడే ఉన్న సిబ్బందికి ఆయన 'గుడ్‌మార్నింగ్' చెప్పారు.

## ఆ రెండు పథకాలకు గ్రీన్ సిగ్నల్

**విజయవాడ :** ఏపీ ప్రజలకు మంత్రి నారా లోకేష్ గుడ్ న్యూస్ చెప్పారు. ఏకంగా రెండు పథకాలను అమలు చేసే విషయంపై నారా లోకేష్ శాసనమండలిలో ప్రకటించడం విశేషం. ఎప్పుడెప్పుడా అంటూ ఏపీ ప్రజలు సూపర్ సిక్స్ పథకాల కోసం ఎదురుచూపులు చూస్తున్న సమయంలో, నారా లోకేష్ చేసిన ప్రకటన పెద్ద ఊరట నిచ్చిందని చెప్పవచ్చు. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని, వైసీపీ విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో లోకేష్ ప్రకటనతో ఆ విమర్శలకు ఫుల్ స్టాప్ పడినట్లే.ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే హామీని గుప్పించి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే దీపం పథకం 2.నీ మినహాయించి మరే పథకం ప్రారంభం కాకపోవడంతో ప్రజలు సైతం ప్రభుత్వ ప్రకటనల కోసం ఎదురుచూపులు చూస్తున్న పరిస్థితి. అయితే ప్రభుత్వం ఏర్పడిన ఉంటేనే వరదలు రావడంతో, ప్రభుత్వ నష్టపోయిన రైతులను ఆదుకుంది. అంతేకాదు గ్రామీణ ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి, గుంతలు లేని రాష్ట్రంగా గుర్తించబడేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది.ఓ దశలో సీఎం చంద్రబాబు సైతం గత ప్రభుత్వం చేసిన అరాచకంతో ప్రజలకు త్వరగా సూపర్ సిక్స్ పథకాలను అందించలేక పోతున్నామని నిట్టూర్చారు.

# సంపాదకీయం

## భూతాపం.. మానవాళికి పెనుశాపం

ప్రజలు ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలకు, వాతావరణ మార్పులకు శిలాజ ఇంధనాల వినియోగమే చాలా వరకు కారణం. సాంప్రదాయ ఇంధన వనరుల స్థానంలో క్లీన్ ఎనర్జీని ఉపయోగించడమే పర్యావరణ సంబంధిత సమస్యలకు విరుగుడు. వాతావరణ మార్పులపై ప్రపంచ దేశాలు బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నాయని చెప్పడానికి శిలాజ ఇంధనాల వాడకాన్ని కనీస స్థాయికి తగ్గించకపోవడమే ఒక ఉదాహరణ. అడవులను నరికివేయడం, పచ్చదనం పెంచడానికి సరైన ప్రణాళికలు రూపొందించి ఆచరించకపోవడం, పట్టణీకరణపై మక్కువ, చూపడం, వాయు కాలుష్యం పెరగడం వంటి ఎన్నో కారణాలు భవిష్యత్‌లో సంభవించబోయే విపత్కర పరిణామాలను సూచిస్తున్నాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు మూలం శిలాజ ఇంధనాల వాడకం. సౌరశక్తి వాడకంపై దృష్టి సారించకుండా శిలాజ ఇంధనాల వినియోగం అధికం చేయాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వితండవాదం పర్యావరణానికి పెద్దదెబ్బ. ఇప్పుడిప్పుడే 'క్లీన్ ఎనర్జీ'పై దృష్టి సారిస్తున్న ప్రపంచానికి ట్రంప్ నిర్ణయం ఆందోళన కలిగిస్తున్నది. ట్రంప్ బాధ్యతారాహిత్యానికి ప్రపంచం మూల్యం చెల్లించుకోకతప్పదు. పెరుగుతున్న భూ ఉష్ణోగ్రతలను 2 డిగ్రీల సెల్సియస్ దిగువ స్థాయికి తగ్గించడం, సగటు ఉష్ణోగ్రతల్లో పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కి పరిమితి చేయాలన్న ఆలోచనతో పారిస్ ఒప్పందం కుదిరింది. ఐక్యరాజ్య సమితిలోని మెజారిటీ సభ్యదేశాలు వాతావరణ మార్పులపై ఆందోళన చెంది, గ్రీన్ హౌస్ వాయువులను తగ్గించి, ఉష్ణోగ్రతలను నియంత్రించడానికి ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఆమోదించిన ఒప్పందాన్ని అంగీకరించడం జరిగింది. పారిస్ ఒప్పందం 2016 వ సంవత్సరం నుండి అమల్లోకి వచ్చింది. గతంలో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా అధికారంలో ఉన్నప్పుడు పారిస్ ఒప్పందం నుండి వైదొలగడం జరిగింది. జో బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న కాలంలో అమెరికా తిరిగి పారిస్ ఒప్పందంలో చేరింది. ట్రంప్ ఈ సంవత్సరం అధికారంలోకి వచ్చాక తిరిగి పాత పాటే పాడుతూ పారిస్ ఒప్పందం నుండి తప్పుకున్నారు. తమ దేశ అవసరాలకు ఖనిజ ఇంధనాన్ని వాడుకోవాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచానికి దశాదిశా నిర్దేశం చేయవలసిన అమెరికా తన తొందరపాటు నిర్ణయాలతో ప్రపంచాన్ని సాంప్రదాయేతర ఇంధనాల వనరుల వాడకం నుంచి శిలాజ ఇంధనాల వాడకంపై తిరిగి దృష్టి సారించేలా నిర్ణయాలు తీసుకోవడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. ఇప్పటికే మన చుట్టూ ఉన్న వాతావరణం పరిమితికి మించిన హానికరమైన వాయువులతో నిండిపోయింది. ప్రజలు వాయు కాలుష్యంతో, శ్వాసకోశ సంబంధమైన వ్యాధులతో బాధపడుతున్నారు. శిలాజ ఇంధనాల వాడకం అతి ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీస్తున్నది. బొగ్గు, పెట్రోలియం, సహజవాయువు మొదలైనవి శిలాజ ఇంధనాలు. భారత దేశంలో బొగ్గు తర్వాత ప్రధాన ఇంధన వనరు పెట్రోలియం. పెట్రోలియం అనే పదం పెట్రా, ఓలియం అనే లాటిన్ పదాల నుండి ఏర్పడింది. పెట్రోలియం అనగా రాతి నూనె అని అర్థం. శిలాజ ఇంధనాలు చెట్లు, జంతువుల అవశేషాల నుండి ఏర్పడతాయి. బొగ్గు, పెట్రోలియం, సహజవాయువు వంటి శిలాజ ఇంధనాలను వినియోగించిన తర్వాత తిరిగి భర్తీ కావడానికి లక్షల సంవత్సరాల కాలం పట్టవచ్చు. ఇవి తరిగేపోయే శక్తి వనరులు. చైనా శిలాజ ఇంధనాల వినియోగంలో ప్రపంచంలోనే అత్యధిక శాతం వాటా కలిగి ఉంది. అమెరికా కూడా చైనాతో సమానంగా ఫోసిల్ ఫ్యూయల్ వినియోగిస్తున్నది. ఈ విషయంలో భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానం లో ఉంది. కాలుష్యకారకంగా భావిస్తున్న చమురు వినియోగంలో భారత్ చైనా స్థానాన్ని అధిగమించబోతుందనే అంచనాలున్నాయి. బొగ్గు వినియోగంలో భారత్ ఇప్పటికే యూరప్, ఉత్తర అమెరికా దేశాలను అధిగమించింది. భారత దేశం గ్రీన్ ఎనర్జీపై దృష్టి సారించాలని నిర్ణయించినా దీనికి తగ్గ కార్యాచరణ పూర్తి స్థాయిలో ఆచరణకు నోచుకోలేదు. ప్రపంచ ఇంధన వినియోగంలో 80 % పైగా చమురు, బొగ్గు ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. చైనా, అమెరికా, భారత్‌ల తర్వాత శిలాజ ఇంధనాల వినియోగంలో రష్యా, జపాన్, ఇరాన్, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, ఇండోనేషియా, కెనడా, యుకెలు పోటాపోటీగా ముందుకు సాగుతున్నాయి. పెరుగుతున్న పారిశ్రామీకరణ, అర్బనైజేషన్, వ్యవసాయ రంగంలో విస్తరిస్తున్న రసాయనిక మందుల వాడకం, వ్యవసాయ వ్యర్థాల దహనం వలన వాయు కాలుష్యం విపరీతంగా పెరిగి పోతున్నది. కార్బన్ డయాక్సైడ్, మిథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి వాయువులను గ్రీన్ హౌస్ వాయువులంటారు. ఈ వాయువుల వలన భూవాతావరణం వేడెక్కి అనేక సమస్యలకు కారణమవుతున్న మాట సత్యదూరం కాదు. అధిక ఉష్ణోగ్రతలకు కారణమవుతూ, వాతావరణం ఆకస్మిక మార్పులకు లోనుకావడం వంటి పరిణామాలను గుర్తించాలి. పెరిగిపోతున్న గ్రీన్ హౌస్ వాయువుల శాతాన్ని తగ్గించి, గ్లోబల్ వార్మింగ్ విషయంలో ప్రపంచ దేశాలు దృష్టి సారించాలి. సహజ ఇంధన వనరుల స్థానంలో చౌకగా లభించే ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించాలి. శిలాజ ఇంధన వనరుల లభ్యత ఆందోళన కరమైన స్థితికి చేరుకుంటున్న నేపథ్యంలో భవిష్య పరిణామాలను ఆకళింపు చేసుకుని సాంప్రదాయేతర ఇంధన వనరుల వాడకాన్ని పెంచాలి. పైగా ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఇంధనాల వలన ప్రపంచంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్నది. బొగ్గు వలన అధికంగా కాలుష్యం వెలువడుతున్నది. అమెరికా విద్యుత్ ఉత్పత్తిలో 44 శాతం బొగ్గును వినియోగిస్తున్నారు. బొగ్గు వలన కర్బన ఉద్గారాలు అధికం మొత్తంలో విడుదల కాబడి, గ్లోబర్ వార్మింగ్ పెరుగుదలకు కారణం కావడం ఆందోళనకరం. విచ్చలవిడిగా ఇంధన వనరులను ఉపయోగిస్తూ ప్రపంచాన్ని ముందుకు తీసుకుపోతున్నామని భ్రమించినవారికి తరిగిపోతున్న ఇంధన వనరులను చూసి, భవిష్యత్ అవసరాలపై ఆందోళన అవసరం లేదా? ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడిప్పుడే సాంప్రదాయేతర ఇంధన వనరుల వాడకంపై అవగాహన పెరుగుతున్నది. దశాబ్దకాలం ముందు ప్రపంచం మేల్కొన్ని ఉంటే ప్రస్తుతం నెలకొంటున్న అవాంఛనీయ పరిణామాలకు ఆస్కారం ఉండేది కాదు. పర్యావరణ సంబంధిత సమస్యలే కాకుండా తరిగిపోతున్న సాంప్రదాయ ఇంధన నిక్షేపాలను కాపాడుకుని ఉండేవారం.

# బిసిల చాంపియన్ శివశంకర్



తామే వెనకబడిన తరగతుల వారికి నాయకులమని, తోటి వారి అభ్యున్నతే తమ ఏకైక లక్ష్యమని చాలా మంది వకాలతా పుచ్చుకుని, ఎన్నికల్లో, లేదా పదవులు పొందడంలో బిసి కార్డులను ఉపయోగించుకుని, తీరా పదవులు పొందాక, లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేయడం సర్వసాధారణం. కానీ అలాకాక తాము పొందిన పదవుల ద్వారా బిసిల అభివృద్ధికి పాటుపడిన వారు బహు అరుదుగా కనిపిస్తారు. అలా బీసీల అభివృద్ధికి తోడ్పడిన వాళ్లలో పుంజాల శివ శంకర్ గారు మొదటి వరుసలో ఉంటారు. కింది స్థాయి నుంచి ఎదిగి నాయకులూ అయ్యే వారు చాల మంది ఉంటారు, కాని ఒక బలహీన వర్గాల కుటుంబంలో అది కూడా ఒక పేద కుటుంబంలో పుట్టి దేశ రాజకీయలను ఒక దశాబ్దం పాటు శాసించే స్థాయికి ఎదగటం, అది కూడా ఇందిరా గాంధీ లాంటి శక్తిశాలికి కుడి భుజంలాగా ఉండటం, ఇందిర, రాజీవ్ అధికార నివాసాలకు పక్కనే ఎప్పటికీ ఇల్లు ఉండటం ఒక్క శివశంకర్ కే సాధ్యమైంది. బలహీన వర్గాల నాయకుడిగా పేరున్న శివశంకర్ తెలంగాణ మూన్నూరు కాపు కులానికి చెందిన నాయకుడు. 1929, ఆగస్టు 10న హైదరాబాద్ సమీపంలో ని మామిడి పల్లిలో ఆయన జన్మించారు. శివశంకర్ మెట్రిక్యులేషన్ వరకు హైదరాబాద్ లో చదివి ఆ తర్వాత చదువుకు ఇంట్లో ఇబ్బందులు ఏర్పడడముతో తన అన్నతో కలిసి పంజాబ్ కు వెళ్లి, కూలి పనులు చేస్తూ కొన్ని సందర్భాలలో తిండిలేక మజ్జిగ తాగుతూ, పల్లీలు తింటూ చదువుకుంటూ అమృత్ సర్ హిందూ కాలేజీ నుండి బీ.ఏ.పూర్తి చేశారు. తర్వాత ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎల్ ఎల్ బి పూర్తి చేశారు. న్యాయ శాస్త్రాల్లో, ఇంగ్లీష్ భాషలో మంచి పట్టుగల శివశంకర్ హైదరాబాద్ లో న్యాయ వాదిగా ప్రాక్టీసును ప్రారంభించి పేదల బడుగు బలహీన వర్గాల కేసులను ఉచితంగా కోర్టులలో వాదించేవారు. మంచి సమర్థుడైన న్యాయవాదిగా పేరు తెచ్చుకొని సిటీ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యదర్శిగా, 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా పని చేశారు. 1972లో ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన తరగతులకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఆ తర్వాత అనంతరామన్ కమిషన్ ప్రభుత్వానికి సూచనలు చేస్తూ బీసీ కులాలకు 30% రిజర్వేషన్లు ప్రతిపాదించింది. దీనిపై ఏపీ హైకోర్టులో 110 రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి, అప్పుడు బీసీలకు 30% రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు తీర్పునివ్వగా... నాటి జేఏసి తరపున శివశంకర్ సొంత ఖర్చుతో 18 నెలలు ఢిల్లీలో ఉండి సుప్రీం కోర్టులో బీసీ రిజర్వేషన్లను గెలిపించుకొని తిరిగి వచ్చారు. 1974 నాటికి చిన్న వయసులోనే ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ జడ్జిస్థాయికి ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ లోని న్యాయ వ్యవస్థలో ఒకే కులానికి చెందినవారు ఆధిపత్యం వహిస్తూ సీనియారిటి ప్యానల్ లో మిగతా వారిని పరిగణన లోకి తీసుకోక పోవడం గమనించి తను ప్రభుత్వ న్యాయమూర్తి పరిధిలో పేదల బడుగు బలహీన వర్గాల తరపున పోరాటం చేయలేక పోతున్నానని ఏకంగా ఉద్యోగానికి రాజీనామా చేశారు. చదువు కోవడమంటే ప్రభుత్వ ఉద్యోగం సాధించడము సమాజాన్ని పట్టించు కోకుండా వ్యక్తిగత ఎదుగుదలే ముఖ్యంగా భావించే నేటి తరానికి సమాజం కోసం హై కోర్ట్ జడ్జి స్థాయి ఉద్యోగాన్ని వదులుకోవడము ఆయన చిత్తశుద్ధికి, త్యాగ నిరతికి నిదర్శనం. హై కోర్టు జడ్జిగా రాజీనామా చేసి హైకోర్టు, సుప్రీం కోర్టులల్లో న్యాయ వాదిగా ప్రాక్టీసు చేస్తూ అన్ని వర్గాలకి సామాజిక న్యాయం విషయములో అధ్యయనం చేస్తుండే వారు. ఆయన మొదటి సారి గా 1977 లో ఇందిరాగాంధీని కలుసుకున్నా తమ అపార న్యాయ విజ్ఞానంతో ఆమె మనసు చూరగొనడమే కాకుండా అతితక్కువ కాలంలో ఆమెకు అత్యంత సన్నిహితుడయ్యారు. 1974-75లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. 1977 లో ఎమర్జీన్సీ తర్వాత ఆయన ఇందిగా గాంధీకి న్యాయవాదిగా కూడా ఉన్నారు. 1979లో సికిందరాబాద్ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. ఆ నియోజకవర్గం నుంచి 1980 లో రెండో సారి ఎన్నికయ్యారు. 1981లో ఇందిరాగాంది మంత్రివర్గంలో చాలా కీలకమయిన నాయకుడిగా ఉన్నారు. 1985లో శివశంకర్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1993 దాకా రాజ్యసభలోనే కొనసాగారు. ఈ మధ్యలో ఆయన విదేశీ వ్యవహారాల శాఖ, మానవ వనరుల శాఖ మంత్రిగా పనిచేశారు. కొద్ది రోజులు ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ గా కూడా పనిచేశారు. 1988-89 లో రాజ్యసభ కాంగ్రెస్ పక్ష నాయకుడి గా ఉన్నారు. తర్వాత సిక్కిం, కేరళ వర్నర్ గా నియమితులయ్యారు. 1998లో తెనాలి నుంచి లోక్ సభ కు పోటీచేసి గెలుపొందారు. ప్రధాని నివాసానికి దగ్గరలో 5, సఫ్దర్ జంగ్ లేన్ బంగళాను ఆయన కేటాయించారు. ఇంధన శాఖను నిర్వహించిన సమయంలో, రాజకీయ జోక్యం లేకుండా, పెట్రోలు బంకులు, గ్యాస్ ఏజెన్సీల కేటాయింపులను క్రమబద్ధీ కరించారు. మానవ వనరుల శాఖ మంత్రిగా కేంద్రీయ విద్యాలయాల విస్తరణకు కృషి చేశారు. ఇందిరాగాంధి మరణానంతరం రాజీవ్ గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించిన శివశంకర్ మెదక్ (గతములో ఇందిరాగాంధి గెలిచిన స్థానం) నుండి లోక్ సభకు పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడముతో 1985 నుండి 1993 వరకు గుజరాత్ నుండి రాజ్యసభకు ఎన్నికై కేంద్ర వాణిజ్య శాఖామంత్రిగా 1985 లో ,1986 లో విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖనూ నిర్వహించారు. ఏ సభలో సభ్యత్వం లేని రోజులలో కూడా ఆయనకు ప్రధాని నివాసంతో విడదీయని సంబంధాలు ఉండేవి. అందుకే సఫ్దర్ జంగ్ లేన్ నివాసం చాలాకాలం కొనసాగింది. ఇందిర, రాజీవ్ కాలంలో అన్ని కీలకమయిన పార్టీ, ప్రభుత్వ నిర్ణయాలలో ఆయన పాత్ర వుండేది. రాజీవ్ హాయంలో చాలా కీలకమయిన నిర్ణయాలెన్నో తీసుకున్నా సరే ఆయన పనితీరు ఎపుడూ వివాదాస్పదం కాలేదు. ఆయన కూడా ఎపుడూ వార్తలక్కె ప్రయత్నం చేయలేదు. రాజీవ్ దూతగా ఆయన నేపాల్, బంగ్లాదేశ్ లను సందర్శించి ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పడంలో ప్రధానికి బాగా సహకరించే వారని ఆయన మిత్రులు చెబుతారు. పంజాబ్ ఒప్పందంలో కూడా శివశంకర్ కీలక ప్రాత పోషించారని చెబుతారు. కాంగ్రెస్ లో సరైన గుర్తింపు లేక, స్వార్థ రాజకీయాలకు తట్టుకోలేక 2004 లో ఆయన కాంగ్రెస్ ను వదిలేశారు. 2017 ఫిబ్రవరి 27న ఆయన మరణించారు. శివశంకర్ జీవితాంతం అంబేద్కర్ , పూలే ఆదర్శంగా, ఆ మహా నాయకుల కాన్సెప్ట్ మీద పని చేశారు. జ్యుడీషియల్ తో సహ అన్నీ రంగాల్లో దళితులకు ప్రాతినిధ్యం ఉండాలని శివశంకర్ కోరుకునే వారు. ఇందిరా గాంధీ పక్షాన కేసులను వాదించి, ఆమెకు అత్యంత సన్నిహితులుగా ఉండేవారు. రాజీవ్ గాంధీ హాయంలో ప్రభుత్వంలో ప్రధాని తర్వాత చాలా పలుకుబడి ఉన్న వ్యక్తి శివశంకరే. నేడు, పి శివ శంకర్ ప్రధానమంత్రి తర్వాత దేశములో అత్యంత శక్తివంతమ్కెన వ్యక్తి" 1986 నాటికి ఇండియా టుడే పత్రిక రాసిన కథనాని బట్టి శివశంకర్ పలుకుబడి ఏ పాటిదో చెప్పకనే చెపుతుంది.

# ఊబకాయంపై అవగాహన ఆవశ్యకత



దేశంలో ఊబకాయం తీవ్ర సమస్యగా మారుతోందని, దీన్ని అధిగమించడానికి చర్యలు చేపట్టాలని ఆదివారం జరిగిన మన్‌కీ బాత్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు ఇవ్వడం శుభపరిణామం. ఈ మేరకు ఊబకాయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 10 మంది ప్రముఖులను కూడా నామినేట్ చేశారు. వీరిలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు ఉన్నారు. ఈ ఉద్యమం మరింత విస్తరించేలా వీరంతా ఒక్కొక్కరు 10 మంది చొప్పున వ్యక్తులను నామినేట్ చేయవలసి ఉంటుంది. 2022లో ప్రపంచ ఆరోగ్యసంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 250 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యను ఎదుర్కొంటున్నారు. అనేక సమస్యలకు దారి తీసే ఊబకాయాన్ని అధిగమించడం మనందరి బాధ్యతగా ప్రధాని మోడీ గుర్తు చేశారు. తినే ఆహారంలో వంటనూనె వాడకాన్ని కనీసం పది శాతం మేరకు తగ్గించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి ప్రారంభంలో ఉత్తరాఖండ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ ఊబకాయం గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ఫిజికల్ యాక్టివిటీని ప్రోత్సహించే విధంగా ఫిట్ ఇండియా ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటూ అందుకు తగ్గట్టు వ్యాయామం చేయాలని సూచించారు. అన్నింటికన్నా ముఖ్యం నూనెల వినియోగాన్ని 10% వరకు తగ్గించుకోవాలని ప్రత్యేకంగా సూచించడం గమనార్హం. లాన్సెట్ నివేదిక ప్రకారం దేశంలోని పట్టణాల జనాభాలో దాదాపు 70% మంది అత్యధిక శరీర బరువుతో బాధపడుతున్నారు. ఊబకాయం బాధితులు ఎక్కువగా ఉన్న దేశాల్లో అమెరికా, చైనా తరువాత స్థానం భారత్‌దే. దాదాపు 8 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. వీరిలో మహిళలు 4.4 కోట్ల మంది ఉండగా, పురుషులు 2.6 కోట్ల మంది ఉన్నారు. చాలా మంది మహిళలు ఇంటిపనుల కారణంగా తమ ఆహారం గురించి, ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదు. దీంతో వాళ్లు ఊబకాయం బారినపడుతున్నారు. ఇది క్రమంగా మధుమేహం, రక్తపోటు తదితర దీర్ఘకాలిక రోగాలకు దారి తీస్తోంది. లాన్సెట్ నివేదిక ప్రకారం 1990లో 0.4 మిలియన్లతో పోలిస్తే 2022లో భారత దేశంలో 5 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు పిల్లల్లో ఊబకాయం దాదాపు 12.5 మిలియన్ల వరకు పెరిగిందని వెల్లడైంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్)లో దేశం లోని 33 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఐదేళ్ల లోపు పిల్లల్లో ఊబకాయం సమస్య తీవ్రంగా ఉందని తేలింది. మహారాష్ట్ర, గుజరాత్, త్రిపుర, లక్షద్వీప్, జమ్మూకశ్మీర్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, బెంగాల్, ఆంధ్రప్రదేశ్, లద్దాఖ్‌లో ఐదేళ్ల లోపు పిల్లల్లో అధిక బరువు ఉన్నవారి సంఖ్య పెరిగింది. 201516లో చేపట్టిన కుటుంబ సర్వే ప్రకారం అధిక బరువు ఉన్న చిన్నారులు 2.1% నుంచి 3.4 శాతానికి చేరుకున్నారు. 2016లో 519 సంవత్సరాల వయసు గల 340 మిలియన్ల మంది పిల్లలు, యుక్తవయసులో ఉన్నవారు ఊబకాయంతో ఉండగా, 2020లో 5 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న 39 మిలియన్ల మంది పిల్లలు ఉన్నారు. దేశవ్యాప్తంగా కేవలం చిన్నారుల్లోనే కాదు, మహిళలు, పురుషుల్లోనూ ఊబకాయం పెరిగిపోతోంది. మహిళల్లో 20.6% నుంచి 24 శాతానికి, పురుషుల్లో 18.9 శాతం నుంచి 22.9 శాతానికి చేరింది. చిన్నారులు సహా పెద్దవారి లోనూ ఊబకాయం పెరిగిపోవడానికి శారీరక శ్రమ తగ్గిపోవ డం, ఆహార పద్ధతులే కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతు న్నారు. గత 15 ఏళ్లుగా స్థిరమైన ఆర్థిక వృద్ధి కారణంగా ప్రజల ఆదాయాలు పెరిగాయి. ఆర్థికంగా ఎదగడమే భారతీ యుల్లో ఊబకాయం పెరగడానికి కారణ మని అభిప్రాయప డుతున్నా, ఆహార అలవాట్లు సరిగ్గాలేకపో వడం, జంక్ ఫుడ్స్ వంటివి ఎక్కువగా తీసుకోవడం మరో ప్రధాన సమస్యగా వైద్యులు పేర్కొంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ) 25 దాటితే అధిక బరువుతో ఉన్నట్టే. బిఎంఐ 30 దాటితే అత్యంత అధిక బరువు. అదే ఊబకాయంగా పరిగణిస్తారు. శరీరంలో కొవ్వు ఎంత పెరిగితే, ఇన్సులిన్ చర్యకు అంత అడ్డంకి ఏర్పడుతుం ది. ముఖ్యంగా పొత్తికడుపు, కాలేయం, పాంక్రియాస్‌లో కొవ్వు పేరుకుపోయినప్పుడు ఇన్సులిన్ ఉత్పత్తికి ఆటంకం కలుగుతుంది. భారతీయుల్లో కాలేయం, ప్యాంక్రియాస్‌లో కొవ్వు నిల్వలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఊబకాయం వల్లనే భారతదేశంలో కార్డియో వాస్కులర్ డిసీజ్, టైప్2 డయాబెటిస్, కీళ్ల సమస్యలు, స్లీప్ అప్నియా, కొన్ని క్యాన్సర్లు, శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నా రు. మానసిక ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర వుతున్నాయి. దేశ జనాభా ప్రయోజనాలను పొందాలంటే, ఆరోగ్య పారా మి తులను మెరుగుపర్చడానికి అనారోగ్యకరమైన ఆహార విధానా లను, పెరుగుతున్న ఊబకాయ రేట్లను తక్షణమే పరిష్కరిం చాల్సిన అవసరం ఉందని 202324 ఆర్థిక సర్వే పేర్కొంది. గత సంవత్సరం ఏప్రిల్‌లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి తాజా ఆహార మార్గదర్శ కాలను జారీ చేసింది. దేశం లో మొత్తం వ్యాధుల భారంలో 56.4% అనారోగ్యకరమైన ఆహారాల వల్లనే దాపురిస్తోందని పేర్కొంది. చక్కెరలు, కొవ్వు తో నిండిన, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల విని యోగం అమాంతంగా పెరిగిపోతోందని ఆవేద న వ్యక్తం చే సింది. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయ డం, ఆహార విధానాలను మార్చుకోవడం ద్వారా ఊబకాయం సమస్య నుంచి బయటపడవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు





**బద్వేల్ , ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతిన్యూస్)** మహాశివరాత్రి సందర్భంగా బుధవారం పట్టణంలోని పలు శివాలయాలు అలాగే నియోజకవర్గంలోని శైవ క్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారు జాము నుంచే ఆయా శివాలయాలు శివనామస్మరణలతో మారుమోగాయి. లంకమలలోని శివుడిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అనేకమంది భక్తులు ఉపవాసం ఉండి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు. ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదానాలునిర్వహించారు. లంకమల అభయారణ్యంలోని ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి తమ భక్తిని చాటుకున్నారు. అక్కడజలపాతం లో స్నానమాచరించి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగేపట్టణంలోని రూపరాంపేటశివాల యం.నాగులకట్టశివాలయం. కాశీ విశ్వనాథస్వామిశి వాలయం. మృత్యుంజేయ శివాలయలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోపవరంమండలంలోనిమల్లెంకొండ.అట్లూరు మండలంలోని కాశీబుగ్గ మల్లేశ్వర స్వామి ఆలయం.ములుగుడుపాడు నీలకంఠేశ్వర స్వామి ఆలయాలలో భక్తులు పాల్గొని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్నుల పండుగగా శివరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు విస్తృత ఏర్పాటు..

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా..



**అనకాపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని 24 పోలింగు కేంద్రాల వద్ద సుమారు 300 మందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చెయ్యగా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత డిఎస్పీ లను, ఇతర అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో గురువారం జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగు కేంద్రాల వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. జిల్లాలోని 24 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 24 పోలింగు కేంద్రాల వద్ద సుమారు 300 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేసామన్నారు. పోలింగు కేంద్రంకు 200మీటర్లు పరిధిలో రాజకీయ పార్టీలు, మద్దతుదారులు ఎటువంటి టెంటులు, స్టాల్స్ ఏర్పాటు చేయకుండా పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు వినియోగించేందుకు వచ్చే ఓటర్లుకు ఇచ్చే స్లిప్స్ పై రాజకీయ పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన ఎటువంటి గుర్తులు లేకుండా చూడాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకొనేందుకు వచ్చే ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండాను, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఎన్నికల అధికారులు, భద్రత విధులు నిర్వహించే పోలీసు అధికారులు మినహా ఎవ్వరూ కూడా పోలింగు కేంద్రాలకు 100మీటర్ల పరిధిలో సెల్ ఫోన్లు, వైర్లెస్ సెట్స్ వినియోగించుకుండా చూడాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలింగు కేంద్రాలకు 200మీటర్ల పరిధిలో ఎవ్వరూ గుమిగూడి ఉండకుండాను, ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు పోలింగు కేంద్రం పరిసరాల్లో ఉండకుండా చూడాలన్నారు.పోలింగు కేంద్రం పరిసరాల్లోకి అనధికార వ్యక్తులు, వాహనాలను రాకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ లను, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలట్ బాక్స్ లను విశాఖపట్నంకు సురక్షితంగా తరలించే విధంగా, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లును సంబంధిత డిఎస్పీలు, సిఐలు పర్యవేక్షించాలని అధికారులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు.

# వరి చేలకు సాగునీరు అందించాలి. కౌలు రైతు సంఘం.



**పోడూరు, ఫిబ్రవరి 26,ప్రజాజ్యోతిన్యూస్.** వరి చేలకు సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి చెట్టి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుతం కుదురు, పొట్టదశలో ఉన్న వరిపంటకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలంలోని గుమ్ములూరు గ్రామ పరిధిలోని రాయప్పనగర్, నాగులగుంట,దక్షణపాలెం, రావిగొప్పు, వద్దిపర్రు ప్రాంతాల్లో వరిచేలను పర్యటించారు. ఈసందర్భంగా రామాంజనేయులుమాట్లాడుతూ సాగునీరు అందక పంట పొలాలు ఆరిపోయాయన్నారు. కనీసం పంటకు ఎరువులు వేసే పరిస్థితి లేదన్నారు. పలువురు కౌలురైతులు మాట్లాడుతూ దాళ్వా పంటకు వెంట వెంటనే ఎరువులు వేయాలని, కుదురు పొట్టదశలో నీరు లేకపోతే ఎదుగుదల, దిగుబడీపై ప్రభావం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే సాగునీరు విడుదల చేయాలని, ఇంజన్లు వేయకుండా అధికారులు చర్యలు తీసుకొని చివరి భూములకు నీరందేలా చూడాలని కోరుతూ ఇరిగేషన్ డి.ఇ వెంకటనారాయణ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అధికారులు గరువారం నుండి వంతు విడుదల చేస్తామని పూర్తి స్థాయిలో సాగునీరు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కౌలురైతులు జి. పిలీఫ్, జి.పందు, కె.జోషి,ఎస్.నాగేశ్వరరావు ఎం.త్రిమూర్తులు, జి.కరుణ తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం కు భక్తులు తాకిడి..

తెల్లవారుజాము నుంచి కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పర్యవేక్షణ..





**పిఠాపురం, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మహాశివరాత్రి సందర్భంగా పిఠాపురంలోని శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం కు బుధవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం వద్ద బందోబస్త్ ఏర్పాట్లను తెల్లవారుఝాము నుండి కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ స్వయంగా పరిశీలించారు.భక్తుల స్నానం ఆచరించే పుష్కరిణి, క్యూ లైన్లు, దేవాలయం పరిసరాలు అంతరాలయం, ట్రాఫిక్, పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని బందోబస్త్ అధికారులకు ఎస్పీ సూచించారు. ప్రత్యేకంగా అన్ని శాఖలతో కలిపి ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ను, ఆ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన సీసీటీవీ ద్వారా బందోబస్త్ పర్యవేక్షణను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా 4 డ్రోన్ల ద్వారా బందోబస్తును పర్యవేక్షించారు. కార్యక్రమంలో కాకినాడ ఎస్డిపిఓ ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్, పిఠాపురం సిఐ శ్రీనివాస్, పిఠాపురం ఎస్సై వి .మణికుమార్ ఉన్నారు.

## విద్యా చైతన్య సమాఖ్య పురస్కారానికి కొసనం శాంతారావు ఎంపిక.



**పాలకొల్లు. ఫిబ్రవరి 26. ప్రజా జ్యోతి. ( కొట్టి రామం )** పశ్చిమగోదావరి జిల్లా విద్యా చైతన్య సమాఖ్య ప్రతి ఏటా అందిస్తున్న నగదు పురస్కారానికి 2024 సంవత్సరానికి ప్రజానాట్యమండలి కళాకారులు, నాటక రంగంలో 40 సంవత్సరాల అనుభవం కలిగిన నాటక రచయిత దర్శకులు హైదరాబాద్ కు చెందిన కొసనం శాంతారావు ఎంపికయ్యారు. విద్యా చైతన్య సమాఖ్య వివిధ కళా రంగాలలో రాణిస్తూ కళాకారునిగా సమాజ చైత న్యాయనికి ప్రజా సురేష్ కు పాటుపడుతున్న వారిని గుర్తించి నగదు పురస్కారాన్ని అందజేస్తున్నామని సమాఖ్య అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీశ్రీ తెలిపారు 2024 సంవత్సరానికి పురస్కారానికి ఎంపికైన కళాకారులు కొసనం కాంతారావుకు ఈనెల 28న సాయంత్రం 5 గంటలకు పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ మినీహాలు నందు జరిగే కార్యక్రమంలో బుంగ లలిత మాధవరావు స్మారక నాటక పురస్కారంగా 20 వేల రూపాయల నగదు, ప్రశంసా పత్రము, జ్ఞాపిక అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా జరిగే సభలో సమాఖ్య సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని వర్తమాన నాటక రంగం సవాళ్లు అనే అంశంపై పురస్కార గ్రహీత శాంతారావు ప్రసంగిస్తారని అయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నాటకరంగ కళాకారులు అభిమానులు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ దాడులలో బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు, 7 మద్యం సీసాల స్వాధీనం.



**పాలకొల్లు ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి న్యూస్ :** పాలకొల్లు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన దాడులలో పాలకొల్లు మండలం, వెంకటాపురం గ్రామంలో కె సంజీవి అనే వ్యక్తిని పగడ్బందీగా పట్టుకుని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళు ళ్ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ మద్దాల శ్రీనివాస్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించి ఎవరు మద్యాన్ని విక్రయించిన అటువంటి వారిని పక్కా ప్రణాళిక బద్ధంగా పట్టుకుని చట్టపరంగా చిచ్చుస్తామని అన్నారు. అంతేకాకుండా మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్, మరియు నాటు సారా వంటివి కూడా ఎవరైనా విక్రయించిన అటువంటి వారిని కూడా విడిచి పెట్టేది లేదని తెలిపారు. మరోపక్క ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలను మూసి వేయడం జరిగిందని కాబట్టి ఎక్కడైనా మద్యం విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని సిఐ మద్దాల శ్రీనివాస్ తెలియజేశారు.

ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**పాలకొల్లు ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి న్యూస్ :** బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పంచారామాలలో ఒక్కటైన పాలకొల్లు శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తల్లిదండ్రులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు తోట అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గోత్రనామాలతో అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ బయట భక్తులు కొరకు ఏర్పాటు చేసిన పులిహర ప్రసాద వితరణను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా భక్తులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో తహసిల్దార్ దుర్గా కిషోర్, ఆలయం ఇ ఓ సిహెచ్ రంగారావు తదితరులుపున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల గురించి ప్రత్తిపాడులోని టిడిపి కార్యాలయంలో



**లరిప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్.. వీరబాబు** ఈ నెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గురించి ప్రత్తిపాడులోని టిడిపి కార్యాలయంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఎన్డీయే కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖరం గారు, గౌరవ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుగారు, జనసేన ఇంచార్జ్ తమ్మయ్యబాబు గార్లతో కలసి చర్చిస్తున్న ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా గారు.

# పట్టిసీమ శ్రీ భద్రకాళి వీరేశ్వర స్వామి ఆలయంలో ఐ జి ప్రత్యేక పూజలు..

భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఐజి..
నిర్ణయించిన ప్రదేశాల్లో భక్తులు స్నానాలు చెయ్యాలి..
ఎక్కడబడితే అక్కడ చేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు.
భక్తులకు ఐజి సూచన..



**పోలవరం, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పట్టిసీమ శ్రీ భద్రకాళి వీరేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల భద్రతా ఏర్పాట్లు ను ఏలూరు రేంజ్ ఐజి జి వి జి అశోక్ కుమార్,ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టిసీమ శ్రీ భద్రకాళి వీరేశ్వర స్వామి ఆలయంలో ఏలూరు రేంజ్ ఐజీ జీవిజీ అశోక్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భక్తులు ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేసిన క్యూలైన్ నిర్వహణ, భద్రతా చర్యలు, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం, సీసీటీవీ, డ్రోన్ పర్యవేక్షణ ను పరిశీలించారు. నది పరివాహక ప్రాంతం సహా భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అధికారులకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.భద్రతలో భాగంగా స్పెషల్ పార్టీ ఫోర్స్, రోప్ పార్టీ, లా అండ్ ఆర్డర్ పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు అని, భక్తులు వాహనాలను నిర్దిష్టమైన ప్రదేశాలలో నిలుపుకోవాలని ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని, అధికారులు నిర్ణయించిన ప్రదేశాలలోనే మాత్రమే భక్తులు స్నానాధి కార్యక్రమాలు నిర్వహించాలని ఐ జి ఈ సందర్భంగా సూచించారు. ఎక్కడబడితే అక్కడ స్నానాలు నిర్వహించడం వలన నదీ పరివాహ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు. అధికారులు నిర్ణయించిన ప్రదేశాలలో భక్తులు స్నానాలు ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు,పోలవరం డిఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు,ఎస్ఐ పవన్ కుమార్, ఇన్స్పెక్టర్ లు , ఎస్సైలు, పోలీసు

# తాడువాయిలో ఐదు రోజులపాటు ఘనంగా..

శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి శివరాత్రి మహోత్సవాలు..
26వ తేదీ నుంచి వచ్చేనెల రెండు వరకు వైభవంగా శివరాత్రి ఉత్సవాలు..
మూడవరోజు శుక్రవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం..
ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పునూతల పుల్లారావు..



**జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు బుధవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. దక్షిణ కాశీగా పేరు కలిగి 900 సంవత్సరాల చరిత్ర కలిగిన స్వయంభు శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి శివరాత్రి మహోత్సవాలు ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పునూతల పుల్లారావు తెలిపారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారికి పాతకాలం నుంచి రుద్రాభిషేకాలు,విశేష కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 10.15 నిమిషాల నుంచి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచన, దీక్షాధారణ, అంకురార్పణ, ధ్వజారోహణ, నవగ్రహ మండపారాధన, త్రిశూల మండపార్చన, అగ్ని ప్రతిష్టాపన, హోమాలు,దేవాలయ బలిహరణ జరిగినట్లు చైర్మన్ ఉప్పునూతల తెలిపారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో స్వామివారికి అమ్మవార్లకు దూపసేవ నీరాజనం మంత్రపుష్పాలు నిర్వహించారు. రాత్రి 9 గంటలకు రేడియో మరియు టీవీ ఆర్టిస్ట్ వై నాగబాబు చే సాయి భక్తి గాన లహరి జరిగింది. కాగా రెండవ రోజు గురువారం రాత్రి 9 గంటలకు సత్య హరిచంద్ర పౌరాణిక నాటకం, మూడవరోజు శుక్రవారం శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు చైర్మన్ ఉప్పునూతల పుల్లారావు తెలిపారు అలాగే మూడవరోజు శుక్రవారం రాత్రి 8 గంటలకు భీమవరం వారిచే మోహన్ ఆర్కెస్ట్రా సినీ సంగీత విభావరి, నాలుగో రోజు శనివారం శ్రీ అపర్ణ సమేత ఆనంతీశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రాత్రి ఎనిమిది గంటలకు (రాజమండ్రి,కాకినాడ, వైజాగ్ కాంబినేషన్) గణేష్ ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నారు. ఐదవ రోజు ఆదివారం శ్రీ స్వామివారికి అమ్మవారికి శ్రీ పుష్పయాగము అనంతరం రాత్రి ఎనిమిది గంటలకు లయ సినీ ఆర్కెస్ట్రా వారి మ్యూజికల్ నైట్ జరుగు తుందని ఆలయ చైర్మన్ ఉప్పునూతల పుల్లారావు తెలిపారు.

**స్థల పురాణం..**

పూర్వం కామవరపు కోటను ఒక రాజుఏలేవారని ఆ రాజ్యంలో ఒక బ్రహ్మ రాక్షసి ప్రజలను నానా కష్టాలు పెట్టడంతో రాజు పండితులను పిలిచి తరుణోపాయం చెప్పమని అడిగారు. దీంతో పండితులు కాశీ నుంచి శివలింగాన్ని తీసుకువచ్చి ప్రతిష్టించమని అప్పుడు బ్రహ్మ రాక్షసి తొలగిపోతుందని వివరించారు. కాశీ నుంచి శివలింగాన్ని ఎక్కడ పెట్టకుండా నేరుగా తీసుకురావాలని పండితుల పేర్కొన్నారు. అప్పుడు రాజు ఒక బ్రాహ్మణుని కాశీకి పంపారు. బ్రాహ్మణుడు కాశీ నుంచి శివలింగాన్ని తీసుకుని తాడువాయి సమీపానికి వచ్చేసరికి సంధ్యావందనానికి సమయం అయింది. దీంతో శివలింగాన్ని ఒక తాటి దోప్పపై పెట్టి సంధ్యావందనం ఆచరించేందుకు వెళ్ళాడు. బ్రాహ్మణుడు వచ్చేసరికి తాటి గొప్ప పై ఉంచిన శివలింగం కు చెదలు పట్టి భూమిలో కూరుకుపోయింది. బ్రాహ్మణుడు ఎంత ప్రయత్నించిన శివలింగం రాలేదు. దీంతో రోదిస్తున్న బ్రాహ్మణుడికి ఆకాశవాణి ఈ విధంగా పలికింది. బ్రాహ్మణోత్తమ శివలింగం ఇక్కడ నుంచి తీసుకు వెళ్లడం అసాధ్యం. ఇది ఇక్కడ ప్రతిష్టించబడింది, ఈ శివలింగం దక్షిణం వైపుకు ఉండటం క్రమంలో బ్రహ్మ రాక్షసి కోట నుంచి వెళ్లిపోయింది అని పలికింది. ఆ ప్రదేశం తాడువాయి కావడం ఈ గుడిలో తాటిబొత్తలోనే శివలింగం ఉండటం ప్రత్యేకత. శివలింగం దక్షిణ ముఖంగా ఉండటం ఈ దేవాలయానికి మరొక ప్రత్యేకత. కాశీలోనే శివలింగం దక్షిణ ముఖంగా ఉంటుంది, తాడువాయి గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి కూడా దక్షిణ ముఖంగా ఉంటారు. అందుకని ఈ దేవాలయం కు కూడా దక్షిణ కాశీ అని పేరు. శివరాత్రికి ఇక్కడ ఐదు రోజులపాటు మహోత్సవాలు ఘనంగా జరుపుతారు. దేవాలయం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుంటారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయి.

# ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పటిష్ట చర్యలు..

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్..
ఎన్నికల విధులపై అధికారులకు సిబ్బందికి, ఎస్పి బ్రీఫింగ్ ..



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం నియమించబడిన అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై ఎస్పీ బుధవారం బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల నుండి పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి తరలింపు ప్రక్రియను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీ షీటర్లు మరియు ఓల్డ్ ఎలక్షన్ అఫెండర్స్ పై ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి కి లోబడి విధులలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. గురువారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేలా జిల్లా పోలీసు అధికారులకు మరియు సిబ్బంది ఎన్నికల విధులలో చేయవలసిన, చేయకూడని విధులపై బ్రీఫింగ్ నిర్వహించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా వారికి సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, ఎన్నికల పోలింగ్ ప్రశాంతగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఓటర్ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశామని ఎస్పీ అన్నారు.

## సూర్యలంక శివ క్షేత్రంలో ఎమ్మెల్యే వేగేశన ప్రత్యేక పూజలు..



**బాపట్ల, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బాపట్ల మండలం సూర్యలంక శివ క్షేత్రంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఉత్సవ కమిటీ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

## కర్లపాలెం శివాలయంలో నామన ప్రత్యేక పూజలు..



**బాపట్ల, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బాపట్ల నియోజకవర్గం,కర్లపాలెం శివాలయంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు అందజేసిన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలొ కర్లపాలెం మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర, పిట్లవాని పాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బ్యాగ్ (దాదా),ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు మరియు బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ సభ్యురాలు అగిశెట్టి విజయ మాధురి, గుర్రపు శాల వెంకటేశ్వరమ్మ, జగ్గయ్య ఆగిశెట్టి శ్రీకాంత్,నాగమల్లేశ్వరి,నామన శ్యామ్ కుమార్, పి సురేష్, ఇక్కుర్తి చక్రపాణి, కాటూరి రత్నకుమార్, షేక్ జహీర్ భాష , సిహెచ్ సత్యనారాయణ,సింగిరిశెట్టి సంజయ్ నాయుడు మరియు జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## తాడిపూడి ఘటన దురదృష్టకరం..

జిల్లా కలెక్టర్ ప్రశాంతి..
ఘటనా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్..



**తాళ్లపూడి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తాళ్లపూడి మండలం తాడిపూడి వద్ద మహా శివరాత్రి వేడుకల్లో గోదావరిలో పుణ్యస్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతి చెందడం దురదృష్టకరం అని జిల్లా కలక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం ఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లిన కలక్టర్ సంఘటన జరిగినా విషయాన్ని క్షేత్ర స్థాయి లో అధికారులను అడిగి తెలుసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో గోదావరిలో స్థానాన్ని దిగిన ఐదుగురు యువకులు తిరుమల శెట్టి పవన్ (20) ,పడాల దుర్గాప్రసాద్ ( 19) , అనిశెట్టి పవన్ (19) , గర్రె ఆకాష్ ( 19) , పడాల సాయి (19) మృతదేహాలు లభ్యం అయ్యాయని తెలిపారు. కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం నిమిత్తం పంపినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గోదావరీ నదిలో పుణ్య స్నానాలు ఆచరించే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**తాడిపూడి ఘటనపై ఎంపీ పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి..**

తాడిపూడి ఇసుక ర్యాంపు వద్ద బుధవారం ఉదయం స్నానానికి దిగి, గల్లంతైన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. మృతులు అనిశెట్టి పవన్ (19), టి. పవన్ (17), జి ఆకాష్ (19), పి. దుర్గాప్రసాద్ (19), పి. సాయి కృష్ణ (19 ) కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తో ఎంపీ పురందేశ్వరి ఫోన్ లో ఆరా తీశారు. రేవుల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోకి స్నానాలకు దిగకుండా చూడాలని ఆమె సూచించారు. ఈ ఘటన బాధాకరమని, మృతుల కుటుంబాలకు జరిగిన నష్టం పూడ్చలేనిదని ఎంపీ పురందేశ్వరి సంతాపం తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ ఘటన విషయాన్నీ తీసుకెళ్లి మృతుల కుటుంబాలకు సహాయం అందేలా చూస్తానని తెలిపారు.

## శాసనమండలి ఎన్నికలకు సర్వం సిద్ధం..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి..

**బాపట్ల, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలకు బాపట్ల జిల్లాలో సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన గురువారం జరగనున్న కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గం శాసనమండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలోని 34 పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని 24,493 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేసామని ఆయన తెలిపారు.



# కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ తరలింపు..





**గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్.**

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగు మెటీరియల్ తరలింపు ను బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 92 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్, సిబ్బంది తో సహ 15 రూట్ లలో పంపించినట్లు చెప్పారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా స్టాట్యూటరీ , నాన్ స్టాట్యూటరీ ఫారాలను ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 92 పోలింగ్ కేంద్రాలకు 15 రూట్ ల ద్వారా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందికి, మెటీరియల్ తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత పోలింగ్ నిర్వహించే సిబ్బంది , భద్రతా సిబ్బంది ముందుగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకున్నట్లు పేర్కొన్నారు. సజావుగా ఎన్నికలు నిర్వహణ కోసం ప్రిసైడింగ్ , సహాయ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ సిబ్బంది కీ నిర్దేశించిన పోలింగు కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, ఇతర పోలింగు మెటీరియల్ తో వెళ్లినట్లు చెప్పారు. జిల్లా పరిధిలో పోలీస్ బందోబస్తు మధ్య అయా పోలింగు కేంద్రాలకు తరలి 5వెళ్లినట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటవరకూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాయంత్రం 4 గంటలకు పోలింగు కేంద్రం వద్ద క్యూ లైన్ లో ఉన్న అందరికి ఓటు వేసే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. 62,970 ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 36,366 మంది, స్త్రీలు 27,601 మంది ఇతరులు ముగ్గురు ఓటు హక్కును వినియోగించు కోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ మాట్లాడుతూఎన్నికలను సుజావుగా నిర్వహించేందుకు 400 మంది పోలీసులు నియమించినట్లు చెప్పారు. సహయ రిటర్నింగ్ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డీఓ కృష్ణ నాయక్, తహసిల్దార్ పాపా రావు , పోలింగ్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శివరాత్రి రోజు తీవ్ర విషాదం..

**గోదావరిలో ఐదుగురు యువకులు గల్లంతు..**

**పుణ్య స్థానాలకు దిగి గోదావరిలో మునిగిపోయిన యువకులు..**

**ఐదు మృతదేహాలు వెలిగితే..**

**మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి..**

**ఆసుపత్రిలో మృతదేహాలను పరిశీలించిన మంత్రి..**

**బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..**



**రాజమహేంద్రవరం, కొవ్వూరు, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** : మహాశివరాత్రి రోజున తీవ్ర విషాదం అలుముకుంది. శివరాత్రి సందర్భంగా గోదావరి స్నానానికి దిగిన ఐదుగురు యువకులు గోదావరిలో మునిగి మృత్యువాత పడ్డారు. వారి తల్లిదండ్రులకు తీరని గర్భశోకాన్ని మిగిల్చారు. తూర్పుగోదావరి జిల్లా తాడిపూడిలో గోదావరి స్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు గల్లంతు అయిన ఘటన జిల్లాలో సంచలనం రేపింది. మహాశివరాత్రి సందర్భంగా గోదావరిలో పుణ్య స్థానాలు ఆచరించేందుకు తాడిపూడి వద్ద గోదావరిలోకి స్నానానికి దిగిన యువకులు గల్లంతయ్యారు. 11 మంది మిత్రబృందం బుధవారం గోదావరి స్నానానికి తాడిపూడి ఇసుక ర్యాంపులు వద్ద దిగారు. అయితే వారిలో ఐదుగురు గోదావరిలో మునిగి పోయారు. మిగిలిన ఆరుగురు బయటకు వచ్చి స్థానికులకు సమాచారం అందించారు. మృతి చెందిన తిరుమల శెట్టి పవన్(20) పడాల దుర్గాప్రసాద్(19) అనిశెట్టి పవన్(19) గర్రె ఆకాష్(19)పడాల సాయి19) మృతదేహాలను అధికారులు వెలికి తీసి కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి శవ పరీక్ష నిమిత్తం తరలించారు. యువకులు గల్లంతైన ప్రాంతంలో గోతులు ఉన్నట్లు చెబుతున్నారు. ఆ ప్రాంతంలో ఇసుక కోసం గోతులు తవ్వడం జరిగి ఉంటుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది వీరు ఇదే ప్రాంతంలో స్నానాలు చేసినట్లుగా చెబుతున్నారు. చనిపోయిన బిడ్డలను చూసి తల్లిదండ్రులు బంధువులు రోగిస్తున్న తీరు కంటతడి పెట్టించింది.

**మంత్రి దిగ్భ్రాంతి..**

మహాశివరాత్రి రోజు గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహాశివరాత్రి పర్వదినాన ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం బాధాకరమన్నారు.

ప్రభుత్వం, జనసేన పార్టీ బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

గోదావరి నదిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు దుర్మరణం చెందడం బాధాకరమని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మహా శివరాత్రి పర్వదినాన పుణ్యస్నానాలు ఆచరించాలన్న ఉద్దేశంతో ఈత కూడా రాని సంబంధిత యువకులు బుధవారం ఉదయం ప్రమాదవశాత్తు గోదావరిలోని నిషిద్ధ ప్రాంతంలో దిగి గల్లంతయ్యారని, గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీం చెమటోడ్చి గాలింపు చర్యలు చేపట్టి త్వరితగతిన మృతదేహాలను వెలికితీసిందన్నారు. సంబంధిత మృతదేహాలను కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా మంత్రి ఆస్పత్రికి వెళ్లి మృతదేహాలను చూసి చలించి పోయారు. నిండా 20 ఏళ్లు కూడా నిండని ఆ నవ యువకుల మృతదేహాలను చూసి మనసు కలచి వేసిందన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు మంత్రి దుర్గేష్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. కుటుంబానికి ఆసరాగా నిలవాల్సిన తనయులను కోల్పోవడం వారి తల్లిదండ్రులకు తీరని శోకమన్నారు. ముందు జాగ్రత్తలు తీసుకొని సురక్షిత ఘాట్లలో దిగి స్నానం చేసి ఉంటే ప్రమాదం తప్పి ఉండేదన్నారు. ఘటనకు సంబంధించిన సమాచారం తెలియగానే ప్రభుత్వం స్పందించి రెస్క్యూ టీంను పంపించిందన్నారు. వెంటనే రెస్క్యూ బృందం స్పందించిన తీరు అభినందనీయమన్నారు.

**బాధిత కుటుంబాలకు మంత్రి భరోసా..**

బాధ్యత కుటుంబాలకి ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లానన్నారు. సంబంధిత యువకులు జనసేన సభ్యత్వం కలిగి ఉన్నారని తెలిసిందని, పార్టీ సభ్యత్వం కలిగి ఉంటే పార్టీ తరపున తప్పకుండా 5 లక్షలు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించేందుకు ఆస్కారం ఉంటుందని కానీ పోయిన ప్రాణాలను తిరిగి తీసుకురాలేమని బాధాతప్త హృదయంతో అన్నారు. తల్లిదండ్రుల కడుపుశోకాన్ని తగ్గించగలం కానీ ఆసరాగా నిలవాల్సిన తనయులను కోల్పోయిన వ్యధను తీర్చలేమన్నారు. ఇలాంటి పుణ్య స్నానాలు ఆచరించే సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ విషయంలో పెద్దలు కూడా పిల్లలకు తగిన జాగ్రత్తలు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి ఘాట్లన్నీ సురక్షితంగా ఉండేలా తీర్చిదిద్దుతామని మంత్రి దుర్గేష్ అన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ప్రమాద ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలకు సర్వం సిద్ధం..

**ంరెండువందల డెబ్బెయ్ మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు..**

**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 26:-( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్** కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలకు బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాలలో గురువారం జరగనున్నాయి. జిల్లా అధికారులు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకున్నారు. బాపట్ల జిల్లాలోని 34 పోలింగ్ కేంద్రాలలో 24,493 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. జిల్లాలో 9 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలీస్ కేంద్రాలుగా గుర్తించడం జరిగింది. వాటి వద్ద పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. 270 మంది పోలీసులు జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించనున్నారు. వీరిలో ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు డిఎస్పీలు, ఏడుగురు సీఐలు, 13 మంది ఎస్సైలు ఉన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. 12 ఎస్ ఎస్ టి బృందాలు, 12 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం గస్తీ నిర్వహించేందుకు, ఏదైనా సమస్య తలేత్తితే పోలింగ్ కేంద్రాల వద్దకు వెంటనే చేరుకునే విధంగా ఏర్పాటు చేశారు. వీటితోపాటు రూట్ మొబైల్ పార్టీలు కూడా ఏర్పాటు చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.



## స్వామీ వారిని దర్శించుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**శ్రీశ్రీశ్రీ భద్రకాళి వీరేశ్వరా స్వామి వారిని మహా శివరాత్రి పర్వదినం సందర్భగా.**





**పోలవరం /జీలుగుమిల్లి (ప్రజాజ్యోతి న్యూస్)** పోలవరం మండలం పట్టిసం లో వెంచేసిన శ్రీశ్రీశ్రీ భద్రకాళి వీరేశ్వరా స్వామి వారిని మహా శివరాత్రి పర్వదినం సందర్భగా స్వామీ వారిని దర్శించుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మరియు కుటుంబ సభ్యులు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కారటం సాయి , కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ ,మండలాల జనసేన ప్రెసిడెంట్స్ గునిపర్తి చిన్ని , పసుపులేటి రాము , తోట రవి కుమార్ , ఎన్డీఏ కూటమి , నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## నిర్ణయించిన ప్రదేశాల్లో మాత్రమే స్నానాలు చేయాలి.

**ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ విజ్ఞప్తి..**

**ప్రమాదకర ప్రదేశాల వద్దకు వెళ్లొద్దు..**



**ఏలూరు, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఏలూరు జిల్లా వ్యాప్తంగా భక్తులు దేవాలయాలు, నదులు, చెరువులు, కాలువల వద్ద అధికారులు నిర్ణయించిన ప్రదేశాల్లో మాత్రమే స్నానాలు చేయాలని ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ విజ్ఞప్తి చేశారు. దేవాలయాల వద్దకు, అలాగే పుణ్య స్థానాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎస్పీ ప్రత్యేకంగా కొన్ని సూచనలు చేశారు. అధికారులు నిర్ణయించిన ప్రదేశాలలో మాత్రమే భక్తులు స్నానాలు చెయ్యాలి అన్నారు. ఎక్కడ పడితే అక్కడ స్నానాలు చేయడం ప్రమాదకరం, అలాంటి ప్రదేశాలకు వెళ్లకూడదు అని ఎస్పీ సూచించారు. భక్తులు నదులు, కాలువలు, చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలి, ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట్ల వెళ్లకూడదు అని అన్నారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి అని హితవు పలికారు. ప్రమాదకర పరిస్థితి ఎదురైతే వెంటనే సమీపంలోని పోలీసు లేదా రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమాల నిర్వహణలో పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక, ఆరోగ్య శాఖల సూచనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రతి భక్తుడు సురక్షితంగా మహాశివరాత్రి వేడుకలను జరుపుకోవాలని కోరుతూ, ప్రజలు అధికారులకు సహకారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## వాసవి కపుల్స్ క్లబ్ భీమేశ్వర వారి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ..



**సామర్లకోట ప్రజా జ్యోతి ప్రతినిధి** వాసవి కపుల్స్ క్లబ్ భీమేశ్వర వారి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ ముఖ్య అతిథులగా హాజరై ప్రసాద వితరణ చేసిన కటకం పద్మరత్నం కంచర్ల నాగేశ్వరరావు. సామర్లకోట మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి కపుల్స్ క్లబ్ భీమేశ్వర వారి ఆధ్వర్యంలో శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా పవిత్ర స్నానమాచరించడానికి వచ్చే భక్తులకు పాలు,రొట్టెలు,బిస్కెట్లు, ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా జోన్ ఛైర్మన్ కటకం పద్మరత్నం,చార్టర్ ప్రెసిడెంట్ కంచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ కె.పవన్,సెక్రెటరి సుధీర్,ట్రెజరర్ ఎన్.కుమార్, వాసవియన్స్ పాల్గొన్నారు.

## భక్తులతో నిండిన మహాశివరాత్రి సందర్భంగా చిల్లంగి అన్నపూర్ణ కాశి విశ్వేశ్వర ఆలయం



**కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ రవి** మహా శివరాత్రి పర్వదినాన చిల్లంగి అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి పోటేత్తిన భక్తులు. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసి ఉన్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారికి మహాశివరాత్రి పర్వదినాన ప్రాతః కాలంలో బ్రహ్మ ముహూర్తంలో సుప్రభాత సేవ,ధూప సేవ,అర్చన,శ్రీ స్వామివారి మూలమూర్తులకు విశేష పంచామృతాభిషేకములు, వచ్చిన భక్తులకు దర్శనాలు తీర్థప్రసాదాలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. మధ్యాహ్నం బలిహరణ మహా నైవేద్యం , మూడు గంటలకు గ్రామోత్సవం,ప్రదోషకాలంలో దీపోత్సవం,పంచ హారతులు,అర్చన,దర్శనాలు రాత్రి లింగోద్భవ కాలమునకు సామూహిక మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 21 రకాల పండ్ల రసములతో 11 రకముల పువ్వులతో శ్రీ స్వామివారికి విశేష కైంకర్యములు జాగరణ శిఖర పూజ,భజన, సంకీర్తనలు,మొదలగు వైదిక కార్యక్రమములు అత్యంత వైభవముగా ఆగమ శాస్త్రోకంగా జరిగినవని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి చిల్లంగి ప్రజలే కాక కిర్లంపూడి,వేలంక,గెద్దనాపల్లి, జగపతినగరం దూరప్రాంతాల నుంచి వచ్చి శ్రీ స్వామివారిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ వారు తగిన ఏర్పాట్లు చేశారు.

# వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం







- బాదం, ఎండు ద్రాక్ష, నెమలి ఈకల మాలలతో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం
- ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

**ం౦౦౦౦తిరుపతి ఫిబ్రవరి 26:** శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన బుధవారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు. అంతకుముందు ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు పుష్కరిణి ఎదురుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు చక్రస్నానం ఘనంగా జరిగింది. ముందుగా కంకణ బట్టార్ శ్రీ నారాయణ ఆచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం చక్రస్నానం జరిగింది. ఇందులో విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రాలు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేశారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో బాదం, ఎండు ద్రాక్ష, నెమలి ఈకలు, పవిత్రాలు, తులసి, ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఎవరైతే బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకొంటారో వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారు.

**రాత్రి 7 నుండి 8 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.**

ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎంఎల్ఏ శ్రీ పులివర్తి నాని దంపతులు, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు శ్రీ మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**బ్రహ్మోత్సవాల విశేషాలు :**

ఆలయంలోని పోటులో శ్రీ వంశీస్వామి, శ్రీ భానుస్వామి ఆధ్వర్యంలో రోజుకు 10 నుండి 15 వేల మంది భక్తులకు పది రకాల ప్రసాదాలు తయారుచేసి పంపిణీ చేశారు. గరుడసేవ, రథోత్సవం, చక్రస్నానం వంటి పర్వదినాలలో 20 వేల నుండి 25 వేల మందికి ప్రసాదాలు అందించారు. ప్రజాసంబంధాల విభాగం ఆధ్వర్యంలో మీడియా సెంటర్ ఏర్పాటుచేసి బ్రహ్మోత్సవాల విశేషాలను మీడియా ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు అందజేశారు. రోజుకు 100 మంది చొప్పున శ్రీవారి సేవకులు భక్తులకు సేవలందించారు. ?బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో 1800 మందికి వైద్యసేవలందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

- ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తొమ్మిది రోజులకు గాను 12 టన్నుల పుష్పాలు వినియోగించారు. 50 మంది సిబ్బంది నిరంతరాయంగా సేవలందించారు. స్నపనతిరుమంజనం, వసంతోత్సవం లాంటి ప్రత్యేక సందర్భాల్లో బెంగళూరు, చెన్నై నుంచి వివిధ రకాల పుష్పాలతో రూపొందించిన మాలలు తెప్పించారు. ఆరోగ్య విభాగం యూనిట్ అధికారి శ్రీ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి రోజూ 75 మంది పారిశుద్ధ్య కార్మికులతో ఆలయం, పోటు, ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచారు. గరుడసేవ, రథోత్సవం, చక్రస్నానం వంటి ప్రత్యేక దినాలలో 25 మంది అదనపు సిబ్బంది సేవలందించారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు విస్తృత బందోబస్తు

-విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పారదర్శకంగా నిర్వహించేందుకు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ

జిల్లాలోని 29పోలింగు కేంద్రాల వద్ద సుమారు 500 మందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టిన పోలీసుశాఖ

డిఎస్పీలను, ఇతర అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్.

**విశాఖపట్నం ఫిబ్రవరి 26:** ఫిబ్రవరి 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన 29 పోలింగు కేంద్రాల వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఫిబ్రవరి 26న తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ఈ నెల 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికను సజావుగా, ప్రశాంతయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని భద్రత చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలోని 27 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 29 పోలింగు కేంద్రాల వద్ద సుమారు 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేసామన్నారు. పోలింగు కేంద్రంకు 200మీటర్లు పరిధిలో రాజకీయ పార్టీలు, మద్దతుదారులు ఎటువంటి టెంటులు, స్టాల్స్ ఏర్పాటు చేయకుండా పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు వినియోగించేందుకు వచ్చే ఓటర్లుకు ఇచ్చే స్లిప్స్ పై రాజకీయ పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన ఎటువంటి గుర్తులు లేకుండా చూడాలన్నారు. ఓటు హక్కు వినియోగించు కొనేందుకు వచ్చే ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండాను, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఎన్నికల అధికారులు, భద్రత విధులు నిర్వహించే పోలీసు అధికారులు మినహా ఎవ్వరూ కూడా పోలింగు కేంద్రాలకు 100మీటర్ల పరిధిలో సెల్ ఫోన్లు, వైర్లెస్ సెట్స్ వినియోగించుకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలింగు కేంద్రాలకు 200మీటర్ల పరిధిలో ఎవ్వరూ గుమిగూడి ఉండకుండాను, ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు పోలింగు కేంద్రం పరిసరాల్లో ఉండకుండా చూడాలన్నారు. పోలింగు కేంద్రం పరిసరాల్లోకి అనధికార వ్యక్తులు, వాహనాలను రాకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా



నిర్వహించేందుకు గాను రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ లను, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలట్ బాక్స్ లను విశాఖపట్నంకు సురక్షితంగా తరలించే విధంగాను, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లును సంబంధిత డిఎస్పీలు, సిఐలు పర్యవేక్షించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

# శివపార్వతుల రథాన్ని లాగిన పరిటాల శ్రీరామ్







శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న శ్రీరామ్

ధర్మవరంలోని బుచ్చునాగంపల్లి కాశీవిశ్వనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

శివుని ఆశీస్సులు ధర్మవరం ప్రజలపై ఉండాలని ఆకాంక్ష

**అనంతపురం ఫిబ్రవరి 26:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ శివపార్వతుల రథాన్ని లాగారు. ధర్మవరంలోని శివానగర్ లో వెలిసి ఉన్న అత్యంత పురాతన శివాలయం బుచ్చునాగంపల్లి కాశీవిశ్వనాథస్వామి దేవస్థానములో శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం ఆలయానికి వచ్చిన శ్రీరామ్ కు ఆలయ నిర్వాహకులు, పండితులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ జరుగుతున్న స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు. ఆ తర్వాత స్వామి వారి రథోత్సవంలో పాల్గొని.. శివపార్వతులు కొలువుదీరిన రథాన్ని లాగారు. ఆలయ ప్రాంగణం నుంచి కొంత దూరం మేర శ్రీరామ్ రథాన్ని లాగారు. హర హర మహాదేవ శంభో అంటూ శివనామస్మరణతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ శివరాత్రి వేళ స్వామి వారి రథాన్ని లాగే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఆ పరమశివుని ఆశీస్సులు ధర్మవరం ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా చేనేత రంగానికి పూర్వ వైభవం రావాలని ఆయన కోరుకున్నారు...

## దాతల సహకారం తో విద్యుత్ వెలుగులు

**ధర్మవరం ఫిబ్రవరి 26:** ధర్మవరం పట్టణం శివానగర్ లో ఉన్న శివాలయం తేరు శివరాత్రి కి వైభవంగా జరుగుతుంది.అయితే శివాలయం కి వెళ్లే దారిలో విద్యుత్ లైట్ల సమస్య ఉండటం తో సమస్య ను మంత్రిగారి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు దృష్టికి గుడి కమిటీ నిర్వాహకులు తీసుకెళ్లగా దాతలు వెంటనే స్పందించి బండారు నాగరాజు, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ సహకారంతో 72 వాట్స్ ఎల్ ఈ డి లైట్స్ 20 తెప్పించి వేపించడం జరిగింది. అందుకు గుడి కమిటీ వారు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కి, దాతలకి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, వై.లోకేష్, వేల్పుల దాసు, కొండమీద రాయుడు, బండారుసత్తి, శంకర, పోతుకుంట రాజు, రాఘవ, మహేష్ ప్రజాపతి, నాగభూషణ, గరుగ మల్లికార్జున, చింతా మంజునాథ్, వెంకీ, రామంజి తదితరులు పాల్గొనడం జరిగింది



## మహాశివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** పరమేశ్వర పిరమిడ్ జ్ఞాన మందిరం ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం ఏలేశ్వరం మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఏలేశ్వరం నగర పంచాయతీలో ఏలేరు నది ఒడ్డున వెలసిన రాజరాజేశ్వరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు పోటెత్తారు.తెల్లవారుజామున రెండు గంటల నుండి భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి ఆ పరమశివుని నామంతో మారుమోగింది.ఆలయాన్ని అనుకున్న పరమేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరం నందు వ్యవస్థాపకుడు మాటూరి శ్రీనివాస్ (శరణ్య శ్రీను) మరియు యోగా గురువు రాజశేఖర్ మాస్టర్ ఆధ్వర్యంలో సుమారు 6000 మంది భక్తులకు అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో దలే విజ్జు,వాగు రవి,సోమరాజు మాస్టారు, రాజ్ మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## వేల మంది భక్తులకు అన్నప్రసాదం..

మహా శివరాత్రి పర్వదినాన మహా అన్నదాన కార్యక్రమం..

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వైసీపీ ఇంచార్జి..

ముద్రగడ గిరిబాబు..



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 26:- ( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేలాది మంది భక్తులు కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయితీలో ఉన్న ఏలేరు నదిలో పవిత్ర స్నానమాచరించి దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన రాజరాజేశ్వరీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పవిత్ర స్నానమాచరించడానికి వచ్చిన భక్తులకు 17వ వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి వెంకటరమణమ్మ ప్రోత్సాహంతో 3వ వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్,బదిరెడ్డి వెంకన్నబాబు ఆధ్వర్యంలో సుమారు 4000 మంది భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.ముందుగా బదిరెడ్డి గోవింద్ నివాసానికి వచ్చిన వైసీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబుకి ఆయన అనుచరులతో ఘన స్వాగతం పలికి ఘన సన్మానం చేసి ఫొటో జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు యువ నాయకులు బదిరెడ్డి గోవింద్ చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి పలువురు వైసీపీ నాయకులు విచ్చేసి ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శిడగం వెంకటేశ్వరరావు,దలే కిషోర్,జువ్విన వీర్రాజు,సుంకర రాంబాబు,సామంతుల సూర్యకుమార్,కోరాడ ప్రసాద్, వాగు బలరాం,చౌదరి రాంబాబు,రెడ్డి నాగు,లోగీసు శేఖర్,సిరిపిరపు రాజేష్,గొల్లపల్లి సురేష్,గుడాల వెంకటరత్నం,దలే చిట్టిబాబు,శేరు కృష్ణ,సఖిరెడ్డి బుజ్జి,భీశెట్టి రాజా,దత్తి రాజా,గొంతిరెడ్డి సతీష్,శ్రవణ్, ఈపి రాము తదితరులు పాల్గొన్నారు.

## వేలంగి మహా శివరాత్రి మహొత్సవంలో.. మురళీ రాజు..



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 26:- ( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్** శంకవరం మండలం వేలంగి గ్రామంలో దారా మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమానికి వేలంగి సర్పంచ్ పెద్ద మల్లాపురం సర్పంచ్ మాజీ సర్పంచ్ బావురువాక సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు ,కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు పోకనాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## భక్తజన సముద్రం గా మారిన బుడతల మామిడి శివాలయం

**తూర్పుగోదావరి జిల్లా రిపోర్టర్ ఫిబ్రవరి 26:** బిక్కవోలు మండలం, కొంకుదురు. కొంకుదురులో తుల్యభాగీ నది తీరన వెలసియున్న శ్రీ బాలత్రిపుర సుందరి సమేత త్రిముఖ లింగేశ్వరా స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజామున రెండుగంటల నుండే స్వామి వారి దర్శనానికి పోటెత్తారు.ఇక్కడ ఆలయం ప్రాముఖ్యత సంతరించుకోవడం తొ సదూర ప్రాంతాలనుండి భక్తులు వేల సంఖ్య లొ విచ్చేసి తుల్యభాగీ నదిలో స్నానం ఆచరించి స్వామివార్లను దర్శించుకోవడం జరిగింది. ఆలయంలో దర్శన నికి వచ్చిన వారికీ ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీవారు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. గ్రామంలోని యువత తదితరులు భక్తులకు,పిల్లలకు ఉచితంగా పాలు మరియు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం భారీ అన్నసమారాధన లొ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు.

# గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం






**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**ఎన్నికలు నిర్వహణకు 233 మంది పోలీస్‌లతో పటిష్ట బందోబస్తు.**

**పోలీస్ అధికారులు,సిబ్బంది ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి**

**జగిత్యాల :** జిల్లాలో స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బందితో జిల్లా కేంద్రం లోని దేవి శ్రీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల విధులకు సంబడించి పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎన్నికల విధులు ఏవిధంగా పకడ్బందీగా నిర్వహించాలి అని, సిబ్బంది చేయవలసిన, చేయకూడాని విధుల గురించి జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ... గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అదే స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని ఎట్టి పరిస్థితులలోనూ వదిలి వెళ్లరాదన్నారు.ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వారితో మర్యాద పూర్వకంగా ఉండాలని, అనవసర విషయాలు చర్చించవద్దన్నారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో పోలింగ్ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే ఏ చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఉన్నతాధికారాలు ఆదేశాలు లేనిదే ఎవ్వరూ కూడా తమ విధులనుండి వెళ్లరాదన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరం గా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి ఆస్కారం ఉన్న వెంటనే సంబంధిత యస్.హెచ్.ఒ. లకు,రూట్ మొబైలు అధికారికి సమాచారం అంధించాలన్నారు.ఎట్టి పరిస్తుతుల్లోనూ అనాథరైజ్డ్ పర్సన్స్ పోలింగ్ స్టేషన్ లోనికి వెళ్లారాదని సూచించారు.జిల్లాలో మొత్తం (71) పోలింగ్ కేంద్రాల్లో గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని దీనికి సంబంధించి (233) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. పటిష్టమేనా ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది (12) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, ఇద్దరు డీఎస్పీలతో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ,(6) సీఐ లతో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్,ఎస్.ఐ లతో (18) పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డిఎస్పీలు రఘు చందర్, రాములు,ఎస్బీ ఇన్స్పెక్టర్ ఆరీఫ్ అలీ ఖాన్, సి.ఐ లు వేణుగోపాల్,రవి,రామ్ నరసింహా రెడ్డి,సురేష్, రవి,ఆర్.ఐ లు వేణు,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

**పటిష్ట బందోబస్త్ మద్య పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు**

పట్టభద్రుల,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా జిల్లా కేంద్రం లోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి ఎస్పీ సందర్శించారు. ఈ యొక్క డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి పటిష్ట పోలీస్ బందోబస్త్ మద్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ అన్నారు.

# ఏనుగుల దాడి మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా



**రాయచోటి :** అన్నమయ్య జిల్లాలోని కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారి పల్లి మండలంలో జరిగిన ఏనుగుల దాడిలో చనిపోయిన వారికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటిస్తున్నామని, చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం సహాయంతో నగదు రహిత చికిత్స అందిస్తున్నామని, శివరాత్రి సందర్భంగా భక్తులు ఎవరు అటవీ ప్రాంతంలోకి వెళ్లరాదని, గుండ్లకోన శివాలయం దగ్గరికి కేవలం నలుగురు భక్తులకు మాత్రమే అనుమతి అని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు బుదవారం రాయచోటి కలెక్టరేట్లోని విసి హాల్లో.ఈరోజు ఉదయం రెండు నుంచి రెండున్నర గంటల మధ్యలో ఓబులవారి పల్లి మండలం, వై కోట దగ్గర జరిగిన ఏనుగుల దాడి, శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు సూచనలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఉలగట్టు పాడు మరియు కన్నగుంట ఎస్టి కాలనీ లకు చెందిన కొంతమంది శివ భక్తులు... కె.వి బావి బీట్ రేంజ్ నుండి తలకోన శివాలయానికి అడవి గుండా ప్రయాణం చేస్తుండగా వై కోట గ్రామం, కె.వి భవి బీట్ రేంజ్ దగ్గర.మంగళవారం ఉదయం2:00 గంటల నుండి 2:30 గంటల మధ్యలో జరిగిన అడవి ఏనుగుల దాడిలో ముగ్గురు వ్యక్తులు చనిపోయారని, ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయని మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో నుండి వెళ్లడానికి ప్రయత్నం చేసినప్పుడు అటవీ శాఖ అధికారులు వారిని రిజర్వ్ అటవీ ప్రాంతం నుంచి వెళ్లకూడదని హెచ్చరించినప్పటికీ భక్తులు రిజర్వ్ అటవీ ప్రాంతం నుండి వెళ్లడం జరిగిందన్నారు. మార్గమధ్యంలో వారికి పిల్ల ఏనుగులు కనపడినప్పుడు గిన్నెలతో శబ్దాలు చేయడంతో తల్లి ఏనుగులు వారి మీద దాడి చేయడం జరిగిందన్నారు. చనిపోయిన తుపాకుల మణెమ్మ, తుపాకుల చందర్ రాయుడు, వంకాయల దినేష్ ల కుటుంబాలకు ప్రభుత్వం తరపున 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు. తీవ్రంగా గాయపడ్డ పరిగల రాజశేఖర్ అమర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ప్రాణాపాయం లేదని డాక్టర్లు చెప్పినట్టుగా పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి పాపమ్మ, రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని ప్రాణాపాయం లేదని పేర్కొన్నారు. మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారని వారు కోడూరు లోని సిహెచ్సి లో చికిత్స పొందుతున్నారు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్లు చికిత్స పొందుతున్న వారి బంధువులతో మాట్లాడి వైద్య సదుపాయాల అందిస్తున్నారు అన్నారు. చికిత్స పొందుతున్న వారందరికీ క్యాష్ లెస్ ట్రీట్మెంట్లు ప్రభుత్వం కల్పించడం జరుగుతుందన్నారు. గాయాలైన వారికి చికిత్స తో పాటు రెండు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించినట్లుగా పేర్కొన్నారు.అనంతరం శివరాత్రి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ భక్తులందరికీ వివిధ సూచనలను చేశారు. బుధవారం శివ శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులెవరు అడవి లోపలికి వెళ్ళకూడదని, అడవి లోపలికి టపాసులు తీసుకెళ్లరాదని, సూచించారు. శివాలయాలకు వెళ్ళేటప్పుడు అధికారిక రహదారులను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. గుండ్లకోన శివాలయానికి వెళ్లే భక్తులకు సూచనలిస్తూ. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా నలుగురిని మాత్రమే శివుడి ప్రతిమను తీసుకెళ్లేందుకు అనుమతించ బడుతుందని తెలిపారు.ఈ పాత్రికేయ సమావేశంలో డిఆర్ఓ మధుసూదనరావు పాల్గొన్నారు.

**తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి**

ఓబులవారిపల్లె మండలం, గుండాలకోన వద్ద ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తులు మృతి చెందడంపై రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మహా శివరాత్రి సందర్భంగా శివాలయాలకు వెళ్తున్న భక్తులపై మంగళవారం గుండాలకోన వద్ద ఏనుగులు దాడి చేశాయి.ఈ ఘటనలో ముగ్గురు భక్తులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి వైద్యాధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గాయపడిన వారి పరిస్థితిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వైద్యులకు ఫోన్ చేసి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఫారెస్ట్ అధికారులను కోరారు.

# ఆధ్యాత్మిక విద్యా బోధన ఉచితంగా రాదు...

**ప్రభుత్వ కాజి జాఫర్ సాదిక్**

**ఆళ్లగడ్డ :** ఇహ పర లోకాలలో సాఫల్యం పొందేందుకు ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీ మణులు ఆధ్యాత్మిక విద్యా కలిగి ఉండాలని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఖాజి మహమ్మద్ జాఫర్ సాదిక్ పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ రామలింగ రెడ్డి ఫంక్షన్ హాల్ లో హదియా ఇంటర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ వారి అధ్వర్యంలో జిల్లా స్థాయి ఇస్లామిక్ ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఖురాన్ సూక్తులు,ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై కీర్తనలు తదితర అంశాలపై జిల్లా స్థాయిలోని 12 మండలాలకు చెందిన ఇస్లామిక్ విద్యార్థిని విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజి మహమ్మద్ జాఫర్ సాదిక్, పుంగనూరు దారుల్ హుదా ప్రిన్సిపాల్ మౌలానా శర్ఫుద్దీన్,20వ వార్డు కౌన్సిలర్ హుసేన్ భాష,ఆపుస్మ ఆళ్లగడ్డ యూనిట్ అధ్యక్షుడు టి.అమిర్ భాష లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లామిక్ ధార్మిక విద్యా ఉచితంగా రాదని పరలోకంలో ఉన్నత స్థానం పొందేలా బోధించే ఇస్లామిక్ ధార్మిక పండితులు(హాఫిజ్ , ఆలిం )లకు వేతనాలు సరిపడ చెల్లించి ఇస్లామిక్ విద్యను పొందాలని సూచించారు. అనంతరం పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ట్రోఫీలు అందజేశారు. అలాగే ప్రముఖ సామాజిక కార్యకర్త జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బిరువాల భాష మాట్లాడుతూ ఇస్లామిక్ ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న హదియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ వారు నిర్వహిస్తున్న ఇస్లామిక్ ధార్మిక కార్యక్రమాల వల్ల ఎంతోమంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇస్లామియా విద్యతోపాటు ఇస్లామిక్ సాంప్రదాయాలు పద్ధతులు నేర్చుకొని సమాజానికి ఉన్నతమైన పౌరులను అందజేస్తున్నారని



కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా లోని పలువురు ఇస్లామిక్ ధార్మిక పండితులు మౌలానా ఇర్షాద్ అహ్మద్, హాఫీస్ సద్దాం హుస్సేన్, హాఫీస్ ఉస్మాన్ భాష, హాఫీస్ కందుకూరు సాదిక్ తదితర ఆలింలు, హాఫీజ్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయ పేరును వాడుతున్నారు

**హైదరాబాద్ :** కొంతమంది ప్రైవేట్ డైరీ వారు విజయ పేరు తో తమ విజయ తెలంగాణ పాల ప్యాకెట్లను విక్రయిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అలాంటి పాలను కొనుగోలు చేయవద్దని తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం లాలాపేట్ లోని విజయ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డైరీ ఎండి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు విజయ తెలంగాణ అని బ్రాండ్ ఉంటేనే పాలను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా తెలంగాణ నకిలీ పాలను డిస్ట్రిబ్యూటర్స్ వెండర్స్ కొనుగోలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే తాము కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. ఇలాంటి నకిలీ విజయ పాల తో వచ్చిన ఉత్పత్తులను కొనుగోలు చేయవద్దని సూచించారు ఇవి ప్రజల ఆరోగ్యానికి సంబంధించినవి కాబట్టి తమ లోగోను పరిశీలించి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు

## ఉప్పల్ పిఎస్ పరిధి గాంధీ నగర్‌లో దోపిడీ దొంగల హల్చల్

**ఉప్పల్ :** గాంధీ నగర్ లోని నామన్ మార్కెటింగ్ హోల్ సేల్ కిరాణా షాపు షటర్ తొలగించి 7లక్షల రూపాయల నగదు దొచుకెళ్ళిన దోపిడీ దొంగలు. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నామన్ మార్కెటింగ్ హోల్ సేల్ కిరాణా షాపును గ్యాన్ చండ్ శర్మ, రామ్ కిషోర్ అనే ఇద్దరు 8సంవత్సరాలనుండి గాంధీనగర్లో నడిపిస్తున్నారు. ఈ నెల శనివారం 22న రాత్రి 9 గంటలకు రామ్ కిషోర్ షాప్ క్లోజ్ చేసి వెళ్లారు.23 ఆదివారం తెల్లవారుజామున 5:30 హమాలి రాజు అనే వ్యక్తి నుండి షట్టర్ ఓపెన్ చేసి ఉందని ఫోన్ రావడం జరిగింది..షాప్ కి వచ్చి చూసే వరకు షాపులోని ఉన్న ఏడు లక్షల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు...22వ శనివారం తేది అర్ధరాత్రి తరువాత, ఆదివారం 23న తెల్లవారుజామున షట్టర్ తొలగించి గుర్తు తెలియని దుండగులు ఏడు లక్షలు చోరీ చేశారు..షాప్ లోకి వెళ్లే ముందు దొంగలు షాప్ ముందు ఉన్నటువంటి సీసీటీవీ ని ఉంది బెండ్ చేసి, ఒక వ్యక్తి లోపలికి ప్రవేశించాడు... దొంగ షాప్ లోనికి ప్రవేశించి, నగదు దొంగలిస్తున్నటువంటి దృశ్యాలు షాపులో ఉన్నట్టు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి.గ్యాన్ చండ్ శర్మ ఉప్పల్ పోలీసులకు పిర్యాదు చేయగా, ఫిర్యాదు మేరకు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాయికల్ రామలింగేశ్వరం జాతరకు పోటెత్తిన భక్తులు

**షాద్ నగర్ :** మహా శివరాత్రి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫారూఖ్ నగర్ మండలం రాయికల్ గ్రామంలో వెలసిన మహా శివుడు ఉత్తర రామలింగేశ్వరం జాతర ఉత్సవాల కు భక్తులు వేలాది గా వచ్చి దర్శించుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్నగర్ మండలం రాయికల్ గ్రామ శివారులోని పంచముఖ గుట్టపై వెలిసిన రామలింగేశ్వరుడిని స్వయంగా శ్రీ రామచంద్రుడే ప్రతిష్ఠించాడని అంటారు. ఉత్తర రామేశ్వరంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయానికి ఘన చరిత్ర ఉంది. ఈ ఆలయంలోని శివలింగాన్ని శ్రీరాముడే ప్రతిష్ఠించినట్టు మాణిక్య ప్రభు చరిత్రలో పేర్కొన్నారు. అంతేకాదు, లింగాన్ని సాక్షాత్తు శ్రీ రామచంద్రుడే ప్రతిష్ఠించాడనడానికి నిదర్శనంగా దానిపై రామబాణం గుర్తు ఉంటుంది. లంకాధిపతి రావణాసురని సంహరించి సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వెళ్తూ దండకారణ్య ప్రాంతమైన రామేశ్వరంలోని బదిరీ వృక్షం కింద శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజ చేసారని భక్తుల విశ్వాసం.

## బీజేవైఎం రాష్ట్ర నాయకుడు రమణ సింగ్ ఆధ్వర్యంలో ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి జన్మదిన వేడుకలు

**మలక్ పేట :** ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి జన్మదిన వేడుకలు మలక్ పేట లోని పిన్ బదిరుల ఆశ్రమ పాఠశాలలో రమణ సింగ్ ఘనంగా నిర్వహించారు,కొండా విశ్వేశ్వరరెడ్డి సతీమణి డాక్టర్ కొండా సంగీత రెడ్డి హాజరై ఆశ్రమ చిన్నారుల మధ్యకేక్ కట్ చేశారు,అనంతరం చిన్నారులకు భోజనం ఏర్పాటు చేసి వడ్డించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశ్రమ చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఆశ్రమంలో సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సుదీర్ రెడ్డి, ప్రవీణ్, సంపత్, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శివగంగా రాజరాజేశ్వర స్వామిలో ఆలయం లో ఎమ్మెల్యే సబిత పూజలు

**మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వర స్వామిలో ఆలయం లో మహా శివ రాత్రి సందర్భంగా స్వామి వారిని,దర్శించుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు, కౌశిక్ రెడ్డి. పూర్ణకుంబంతో స్వాగతం పలికిన ఆలయ ప్రధాన అర్చకులు, అనంతరం . ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో పాటు తనయుడు కౌశిక్ కలిసి మహారుద్రబిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా సబిత మాట్లాడుతూ అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మహేశ్వరం లో శ్రీ రాజరాజేశ్వరి శివగంగా భగవంతుని దర్శనం చేసుకోవడం సంతోషం. ఆ శివుని చల్లని చూపుతో ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని సమస్యలు కూడా రైతులు గాని, మహిళల సమస్యలు అన్ని కూడా బయటపడాలని దేవుని వేడుకుంటున్నాం. ఎా౬ఃఅ లో చిక్కిన 8 మందిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, భగవంతుడైన రక్షించాలని దేవుని ఆశీర్వాదంతో బతికి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా ఇక్కడకి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా మంచి ఏర్పాట్లు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం ప్రజలందరికీ మహాశివ రాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## భీమేశ్వర ఆలయంలో శివనామస్మరణలు

**సామర్లకోట :** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పంచారామంలో ఒకటైన కాకినాడ జిల్లా సామర్లకోట శ్రీ కుమారా రామ భీమేశ్వర స్వామి ఆలయంలో శివనామస్మరణలతో భక్తులతో కిటకిటలాడింది తెల్లవారుము నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించి స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా మహాశివరాత్రి విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులు మీడియాకు తెలిపారు..

## బలివే గ్రామంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘణ

**ఏలూరు :** నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం బలివే గ్రామంలో ఇష్టారాజ్యంగా ఎన్నికల కోడ్ ఉల్లంగణ జరుగుతోంది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బలివే గ్రామంలో అడుగడుగున అధికార పార్టీ బ్యానర్లు కనిపించాయి. శ్రీ భలే రామలింగ స్వామి ఆలయానికి వివిధ జిల్లాల నుండి భారీగా వస్తున్న భక్తులు కూటమి నేతలు కట్టిన బ్యానర్లు చూసి ఆశ్చర్యపోతున్నారు. అధికారులు ఎలాంటి అనుమతులు లేవని తెలిపినా అధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు పట్టించుకోలేదు. గురువారం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేడు బ్యానర్లు కట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**శ్రీశైలం :** శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా శివదీక్ష శిబిరముల వద్ద ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం బుధవారం రోజు ఉదయం శ్రీశైలం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్.యమ్.స్వరూప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారు 100 మందికి పైగా కాలినడకన వచ్చిన భక్తులకు ఆయుర్వేద వైద్యం ఉచితంగా అందించడం జరిగింది.



# కూరగాయలకే రారాజు.. ఆరోగ్య ప్రయోజనాలు

ఎముకలు ధృడంగా తయారవుతాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. అలాగే వంకాయలోని పోషకాలు చర్మాన్ని, జుట్టును, గోళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో మేలు చేస్తాయి. వంకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహం నియంత్రణలో ఉంటుంది. వంకాయ తినడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వంకాయలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కేలరీలు తక్కువగా ఉండే వంకాయ తినడం వల్ల బరువు తగ్గటం ఈజీ అవుతుంది. వంకాయ గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యల నుండి రక్షిస్తుంది. వంకాయలో విటమిన్ కె, విటమిన్ బి6, పొటాషియం, మాంగనీస్, ఫోలేట్, ఫైబర్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. వంకాయలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటం ద్వారా శరీరాన్ని రక్షిస్తాయి. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.. వంకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఉండే ఫ్రీరాడికల్స్ ను నశింపజేసి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా కాపాడడంలో సహాయపడతాయి. వంకాయలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.. సులువుగా బరువు తగ్గవచ్చనని నిపుణులు చెబుతున్నారు. వంకాయ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వంకాయలో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వంకాయలను తరచూ మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల కంటి సమస్యలు తగ్గడంతో పాటు కంటి చూపు మెరుగు పడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎముకలు ధృడంగా తయారవుతాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. అలాగే వంకాయలోని పోషకాలు చర్మాన్ని, జుట్టును, గోళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో మేలు చేస్తాయి. వంకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహం నియంత్రణలో ఉంటుంది. వంకాయ తినడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

# ఈ లక్షణాలు కనిపిస్తే విటమిన్ డీ తక్కువగా ఉన్నట్లే!




రోజంతా ఏదో పోగొట్టుకున్నట్టుగా ఉండటం.. నీరసం, నిస్సత్తువ. దానికి తోడు విపరీతమైన హెయిర్ ఫాల్. ఏ సమస్య ఏ కారణం వల్ల వస్తుందో తెలీక కొందరు మరింత ఆందోళనకు గురవుతుంటారు. కానీ, ఇవన్నీ మీ శరీరంలో తగినంత విటమిన్ డి లేదని తెలిపే సంకేతాలేనని మీకు తెలుసా? ఇవి మాత్రమే కాదు.. చాలా మంది తేలికగా తీసుకునే కొన్ని రకాల సమస్యలు కూడా ఈ లోపం వల్లనే కలుగుతుంది. నిర్లక్ష్యం చేస్తే ఒత్తిడి స్థాయిలు పెరిగే మరెన్నో అర్థాలకు దారితీస్తుంది. శరీరంలోని అన్ని అవయవాలు సరిగ్గా పనిచేయడానికి రోజుకు 20-40 ఎంజీ/ఎంఎల్ విటమిన్ డి అవసరం. ఈ స్థాయి తక్కువగా ఉంటే, అది శరీరంలోని వివిధ అవయవాల పనితీరుకు అంతరాయం కలిగించవచ్చు. శరీరంలో విటమిన్ డి లోపాన్ని అనేక లక్షణాల ద్వారా గుర్తించవచ్చు. దీన్ని సకాలంలో అర్థం చేసుకోవడం మరియు జాగ్రత్తగా ఉండటం ముఖ్యం. లేకపోతే ఈ లోపం పెద్ద సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. విటమిన్ డి లోపం వల్ల కండరాల నొప్పి వస్తుంది. చాలా మంది దీనిని అలసిపోతున్నట్టుగా భావిస్తారు. ఇది సహజమే అనుకుని నిర్లక్ష్యం చేస్తుంటారు. కొన్నిసార్లు అది మీరనుకునేంత తేలికైనది కాకపోవచ్చు. తగినంత విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా ఈ సమస్య తగ్గకపోతే, మీరు వెంటనే అప్రమత్తం కావాలి. వేసవిలో చెమటలు పట్టడం సహజమే, కానీ మామూలు సమయాల్లో మీ నుదిటిపై అనుకోకుండా చెమట కనిపించడం గమనించినట్లయితే మీరు అప్రమత్తంగా ఉండాలి. ఈ విటమిన్ సెరోటోనిన్ హార్మోన్ ఉత్పత్తికి మరియు మెదడు సరైన పనితీరుకు చాలా అవసరం. ఈ హార్మోన్ మానసిక స్థితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. తగినంత విటమిన్ డి తీసుకోకపోవడం వల్ల మానసిక స్థితిలో మార్పులు, ఆందోళన మరియు నిరాశ కలుగుతాయి. విటమిన్ డి లోపం వల్ల కూడా జుట్టు రాలుతుంది. చాలామంది దీనిని జన్యుపరమైన సమస్యగా భావిస్తారు. అయితే, ఇది విటమిన్ డి లోపం వల్ల కూడా సంభవించవచ్చు. ఈ విటమిన్ లోపం తలపై ఫోలికల్స్ ఏర్పడటానికి దారితీస్తుంది. ఫలితంగా, జుట్టు సమస్యలు మొదలవుతాయి. విటమిన్ డి లోపం యొక్క లక్షణాలలో కీళ్ల నొప్పులు కూడా ఒకటి. ఈ విటమిన్ లోపం వల్ల ఉబ్బరం, విరేచనాలు మరియు మలబద్ధకం వంటి సమస్యలు కూడా వస్తాయి. విటమిన్ డి సూర్యకాంతి నుండి లభిస్తుందని దాదాపు అందరికీ తెలుసు. రోజుకు 15-30 నిమిషాలు ఎండలో గడపడానికి ప్రయత్నించండి. ఉదయం 7-10 గంటల మధ్య వచ్చే సూర్యకాంతి మరింత మెరుగ్గా ఉంటుంది. అలాగే, మీరు మీ ఆహారంలో తగినంత మొత్తంలో విటమిన్ డి ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. అంటే చేపలు, పుట్టగొడుగులు, పాల ఉత్పత్తులు, గుడ్డు సొనలు మరియు తృణధాన్యాల ఆహారాలు. సమస్య సహజంగా పరిష్కారం కాకపోతే, మీరు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి.

# వెల్లుల్లి తొక్కతో పాటు తింటే ఏమవుతుంది?



వెల్లుల్లి రెబ్బలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో దాదాపు మనందరికీ తెలుసు. వెల్లుల్లిని మంచి రుచి, ఆరోగ్యం కోసం ఉపయోగిస్తారు. ఘాటైన వెల్లుల్లి లేకుండా దాదాపు ఏ వంటకం పూర్తి కాదనే చెప్పాలి. తరచూ వెల్లిని తినడం వల్ల శరీరం అనేక వ్యాధుల నుండి రక్షింపబడుతుంది. అయితే, అందరూ వెల్లుల్లి రెబ్బలను మాత్రమే ఉపయోగిస్తూ వాటి పొట్టును బయట పారేస్తుంటారు. కానీ, వెల్లుల్లితో పాటు వెల్లుల్లి పొట్టులో కూడా ఆరోగ్యానికి మేలు చేసే అనేక రకాల ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లి పొట్టులోని ఔషధగుణాలు, ఆరోగ్యప్రయోజనాలు తెలిస్తే అస్సలు పడేయరంటున్నారు ఆయుర్వేద నిపుణులు. వెల్లుల్లి తొక్కతో పాటు తినడం వల్ల మన ఆరోగ్యానికి, శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లిలో ఎన్ని పోషకాలు ఉన్నాయో... వెల్లుల్లి తొక్కల్లో కూడా సమాన పోషకాలు ఉంటాయని చెబుతున్నారు. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్ల కోసం ఈ తొక్కలను తినడం చాలా అవసరం అంటున్నారు. వెల్లుల్లి తొక్కల్లో విటమిన్ ఏ, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల పొట్టుతో పాటు శరీరంలో చేరుతాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండెను కాపాడతాయి. ఇది లిపిడ్ స్థాయిలను తగ్గిస్తాయి. వెల్లుల్లి తొక్కలో సల్ఫర్ అధికంగా ఉంటుంది. కాబట్టి రక్తపోటు తగ్గుతుంది. వెల్లుల్లి తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. ఇవన్నీ శరీరంలోని హానికరమైన టాక్సిన్లు, ఫ్రీ రాడికల్స్ తో పోరాడతాయి. వీటిని తినడం వల్ల ఇన్ఫ్లమేషన్ వంటి సమస్యలు కూడా రావని సూచిస్తున్నారు. గుండెజబ్బులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. రక్తనాళాలు బిగుసుకుపోకుండా విస్తరించేలా ఉంటాయి. దీని వల్ల హైబీపీ రాకుండా ఉంటుంది. వెల్లుల్లి తినడం ద్వారా జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది మరియు మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు వెల్లుల్లి తినాలి. వెల్లుల్లి తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తంలో కొలెస్ట్రాల్ మొత్తాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. జుట్టు ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే వారు వెల్లుల్లి తొక్కను ఆహారంలో భాగంగా చేసుకోండి. దీనిలో యాంటీ మైక్రోబయాల్ గుణాలు ఉంటాయి. బ్యాక్టీరియాతో పోరాడే శక్తిని అందిస్తాయి. జుట్టుకు మాడుకు ఇవి హాని కలగకుండా చూస్తాయి. వెల్లుల్లి తొక్కలో ఉండే ప్రోటీన్లు చర్మంలో కొలాజెన్ పెంచడానికి సహాయపడతాయి. వెల్లుల్లి తొక్కలను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని పెరుగులో కలిపి ఫేస్ ప్యాక్ లా వాడడం వల్ల చర్మం యవ్వనంగా మెరిసిపోతూ ఉంటుంది. గీతలు, ముడతలు వంటివి రాకుండా ఉంటాయి.

# ఇది మసాలా కాదు.. అనారోగ్య సమస్యలకు బ్రహ్మాస్త్రం!



పిప్పలి దీన్నే పిప్పళ్లు అని కూడా పిలుస్తూ ఉంటారు. లాంగ్ పెప్పర్ అని కూడా అంటారు. ఆయుర్వేదంలో అనేక రోగాలకు దివ్యౌషధంగా పిప్పళ్లను ఉపయోగిస్తుంటారు. ఈ సుగంధ ద్రవ్యాన్ని పిపాలి చెట్టు పండు నుండి సేకరిస్తారు. దీనిని వివిధ వ్యాధుల చికిత్సలో ఉపయోగిస్తారు. పిప్పలి ఆరోగ్య ప్రయోజనాల కారణంగా ఆయుర్వేదం లో అనేక రకాల వ్యాధులకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. పిప్పలి సాధారణ ఆరోగ్య సమస్యల చికిత్సలో మాత్రమే కాకుండా, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా తరిమి కొడుతుందని చెబుతున్నారు. అయితే, దీన్ని సరిగ్గా ఉపయోగించినట్లయితేనే ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పిప్పలి జీర్ణక్రియను మెరుగుపరిచే లక్షణాలను కలిగి ఉంది. ఇది శరీరం జీర్ణ శక్తిని పెంచడానికి పనిచేస్తుంది. ఇది గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. అసిడిటీ లేదా గ్యాస్ సమస్యలు ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పిప్పలి శ్వాసకోశ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది దగ్గు, జలుబు, ఉబ్బసం, సైనస్ సమస్యల చికిత్సలో ప్రభావవంతంగా ఉంటుంది. ఇది కఫాన్ని తొలగించడంలో, శ్వాస సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. పిప్పలి మసాలా జీవక్రియను వేగవంతం చేస్తుంది. శరీరంలోని అదనపు కొవ్వును కాల్చడంలో సహాయపడుతుంది. దీని వినియోగం శరీరంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి ఇది ప్రయోజనకరమైన మసాలా. ఇది శరీరం నుండి విషాన్ని తొలగించడానికి కూడా పనిచేస్తుంది. పిప్పలి వినియోగం రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. ఇది వివిధ బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడే శరీర సామర్థ్యాన్ని పెంచడానికి కూడా పనిచేస్తుంది. పిప్పలి మానసిక స్థితిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఇది ఒత్తిడి, ఆందోళన, నిరాశను తగ్గించడంలో సహాయపడుతుంది. నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వినియోగం అలసట, బలహీనతను కూడా తొలగిస్తుంది. పిప్పలి కషాయం తాగడమే కాకుండా, మీరు దానిని పొడి, తేనె, అల్లంతో కలిపి తినవచ్చు. పిప్పలి వేడిని కలిగిస్తుంది. కాబట్టి దానిని ఎక్కువగా తినకూడదు.

# బిజినెస్

## మరింత కట్టుదిట్టంగా ఈక్విటీ డెరివేటివ్స్



ఈక్విటీ డెరివేటివ్స్‌లో ట్రేడింగ్‌ను మరింత కట్టుదిట్టం చేయాలని మార్కెట్ నియంత్రణ మండలి సెబీ భావిస్తోంది. ఇందుకోసం కొన్ని ప్రతిపాదనలతో ఒక చర్చా పత్రం విడుదల చేసింది. ఈ చర్చా పత్రంపై సంబంధిత వర్గాలు వచ్చే నెల 17వ తేదీలోగా తమ సూచనలు, అభిప్రాయాలు తెలియజేయాలని కోరింది. ఎఫ్ అండ్ ఓ, ఓపెన్ ఇంట్రెస్ట్ (ఓఐ) విభాగాల్లో ట్రేడింగ్ సామర్థ్యం, వెసులుబాటు పెంచడం, రియల్ టైమ్ సమాచారం ఆధారంగా ఎప్పటికప్పుడు నష్ట భయ (రిస్క్) పర్యవేక్షణను మరింత పటిష్ఠం చేసే కృషిలో భాగంగా సెబీ ఈ చర్చా పత్రం విడుదల చేసింది. ఈ ప్రతిపాదనలు అమల్లోకి వస్తే ఎఫ్ అండ్ ఓ, ఓఐ పొజిషన్లపై మదుపరులు రియల్ టైమ్ సమాచారం ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు. దీనికి తోడు నష్టభయాలను సమర్థవంతంగా నిర్వహించుకోవడంతో పాటు మేలైన నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

## ఐదు రోజుల నష్టాలకు బ్రేక్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం మిశ్రమంగా ముగిసాయి. సెన్సెక్స్ ఐదు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ కంపెనీల షేర్ల లాభాలతో 147.71 పాయింట్ల లాభంతో సెన్సెక్స్ 74,602.12 వద్ద ముగిసింది. ట్రేడింగ్ చివర్లో ఫార్మా, మెటల్, ఐటీ కంపెనీల షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో నిఫ్టీ మాత్రం వరుసగా ఆరో రోజూ స్వల్పంగా 5.8 పాయింట్లు నష్టపోయి 22,547.55 వద్ద క్లోజైంది. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల షేర్లలో 17 కంపెనీల షేర్లు లాభాలతో, 13 కంపెనీల షేర్లు నష్టాలతో ముగిశాయి. ఆసియా, అమెరికా మార్కెట్లు బలహీనంగా ఉండడం, కొనసాగుతున్న ఎఫ్‌పీఐల అమ్మకాలతో మదుపరులెవరూ కొనుగోళ్లపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. డాలర్‌తో రూపాయి మారకం రేటు పతనం, ట్రంప్ సుంకాల హెచ్చరికలు కూడా ఇందుకు దోహదం చేస్తున్నాయి. కాగా జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ మంగళవారం నాన్ కన్వర్టబుల్ బాండ్ల జారీ ద్వారా రూ.1,100 కోట్లు సమీకరించింది. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి మారకం రేటు మరోసారి 'బేర్'మంది. మంగళవారం ఉదయం డాలర్‌తో 11 పైసల నష్టంతో రూ.86.83 వద్ద ప్రారంభమైన రూపాయి చివరికి 47 పైసల నష్టంతో రూ.87.19 వద్ద ముగిసింది. వచ్చే కొద్ది రోజుల్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు రూ.86.85–87.40 మధ్య ట్రేడయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా. ముడి చమురు ధర మరింత తగ్గితే తప్ప ఇప్పట్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు పుంజుకునే అవకాశం కనిపించడం లేదు.

## డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం..
# 4 భారతీయ కంపెనీలపై నిషేధం!

ఈ కంపెనీల కార్యకలాపాల ద్వారా ఇరాన్ కార్యకలాపాలకు నిధులు సమకూరుతున్నాయి. నిషేధించిన నౌకలు వందల మిలియన్ల డాలర్ల విలువైన పది లక్షల బ్యారెళ్ల ముడి చమురును రవాణా చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రపంచ భద్రతకు ముప్పు కలిగించేలా ఇరాన్ తన అణ్వాయుధాలు, బాలిస్టిక్ క్షిపణులు, ఉగ్రవాదులకు మద్దతు ఇస్తుందని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. అమెరికా నాలుగు భారతీయ కంపెనీలను నిషేధించింది. ఖా స్టేట్ డిపార్ట్‌మెంట్ సోమవారం (ఫిబ్రవరి 24, 2025) నాడు ఈ ప్రకటన చేసింది. ఇరాన్ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల వ్యాపారంలో ఈ కంపెనీలు పాల్గొన్నందున ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. అలాగే ఇరాన్‌కు చమురు అమ్మకాలను నిలిపివేయడానికి ట్రంప్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ విదేశీ ఆస్తుల నియంత్రణ కార్యాలయం, అమెరికా విదేశాంగ శాఖ ఈమేరకు ప్రకటన విడుదల చేసింది. వివిధ దేశాలలో 30 కంటే ఎక్కువ మంది వ్యక్తులతోపాటు నౌకలపై నిషేధం విధించాయి. ఈ జాబితాలో భారతదేశానికి చెందిన నాలుగు కంపెనీలు కూడా ఉన్నాయి. రాఖీరాజ, ఖా స్టేట్ డిపార్ట్‌మెంట్



నుండి అందిన సమాచారం ప్రకారం, ఆ నాలుగు భారతీయ కంపెనీలు – నవీ ముంబైకి చెందిన ఫ్లక్స్ మారిటైమ్ ఎల్ఎల్పీ, నేషనల్ క్యాపిటల్ రీజియన్‌కి చెందిన బీఎస్ఎం మెరైన్ ఎల్ఎల్పీ, ఆస్టిన్‌షిప్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు తంజావూరుకు చెందిన కాస్మోస్ లైన్స్ ఇంక్. నాలుగు కంపెనీలలో మూడు ఇరానియన్ చమురు, పెట్రోలియం ఉత్పత్తుల రవాణాలో సాంకేతిక నిర్వాహకులుగా ఉన్నందున నిషేధించారు. అయితే ఇరానియన్ పెట్రోలియం రవాణాలో దాని ప్రమేయం కోసం కాస్మోస్ లైన్స్ నిషేధించినట్లు అమెరికా పేర్కొంది. నిషేధిత జాబితాలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), హాంకాంగ్ నుండి చమురు మధ్యవర్తులు, భారత్ , పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, ఇరాన్‌కు చెందిన నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ అధిపతి, ఇరానియన్ ఆయిల్ టెర్మినల్స్ కంపెనీ నుండి ట్యాంకర్ ఆపరేటర్లు, మేనేజర్లు ఉన్నారని రాఖీరాజ తన ప్రకటనలో తెలిపింది. ఈ కంపెనీల కార్యకలాపాల ద్వారా ఇరాన్ కార్యకలాపాలకు నిధులు సమకూరుతున్నాయి. నిషేధించిన నౌకలు వందల మిలియన్ల డాలర్ల విలువైన పది లక్షల బ్యారెళ్ల ముడి చమురును రవాణా చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రపంచ భద్రతకు ముప్పు కలిగించేలా ఇరాన్ తన అణ్వాయుధాలు, బాలిస్టిక్ క్షిపణులు, ఉగ్రవాదులకు మద్దతు ఇస్తుందని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. ఇరాన్ చమురు ఎగుమతులు అనేక అధికార పరిధిలో చట్టవిరుద్ధంగా జరుగుతున్నాయని వెల్లడించింది. ట్రంప్ పరిపాలన తీసుకున్న ఈ చర్యలు ఇరాన్ అస్థిరపరిచే కార్యకలాపాలను ఆపడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తోంది.

## పింఛన్ విషయంలో కేంద్రం కీలక చర్యలు..
# ఇకపై ప్రతి పౌరుడికి నెలనెలా ఠంచన్‌గా పింఛన్!

60 ఏళ్ల తర్వాత ప్రతి పౌరుడికి ఆర్థిక భద్రత కల్పించడానికి ప్రభుత్వం సార్వత్రిక పెన్షన్ పథకంపై కృషి చేస్తోందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం తీసుకునే చర్యలు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు మాత్రమే కాకుండా, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, వ్యాపారులు, అసంఘటిత రంగంలోని కార్మికులకు కూడా పెన్షన్ ప్రయోజనాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) కింద అంబ్రెల్లా పెన్షన్ పథకంపై కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ చర్చలు ప్రారంభించిందని నిపుణులు చెబుతున్నారు. ఈ పథకం స్వచ్ఛంద పింఛన్ పథకం. అంటే ఇది ఉపాధికి అనుసంధానించరు. 60 ఏళ్ల తర్వాత ఎవరైనా చందా చెల్లించి పెన్షన్ పొందేలా ఈ కొత్త స్కీమ్‌ను లాంచ్ చేసే అవకాశం ఉంది. ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం విస్తృతమైన చర్యలు తీసుకుంటుంది. బ్లూప్రింట్ ఖరారు అయిన తర్వాత అధికారికంగా అమలు చేయడానికి ముందు కార్మిక మంత్రిత్వ శాఖ వాటాదారులను సంప్రదిస్తుంది. ఈ కొత్త పెన్షన్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి, కవరేజీని పెంచడానికి ఇప్పటికే ఉన్న పెన్షన్ పథకాలను విలీనం చేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ పథకం ప్రస్తుతం పెన్షన్ పథకం లేని అసంఘటిత



రంగంలోని కార్మికులు, వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. సార్వత్రిక పెన్షన్ పథకాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడానికి, ప్రస్తుత ప్రభుత్వ పెన్షన్ పథకాలను దానిలో విలీనం చేయవచ్చు, ప్రధాన మంత్రి శ్రమ యోగి మంధన్ యోజన (పీఎంఎస్‌వైఎం), వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వారి కోసం జాతీయ పెన్షన్ పథకం (ఎన్‌పీఎస్-ట్రేడర్స్) రెండు పథకాలు 60 సంవత్సరాల తర్వాత నెలకు 3,000 పెన్షన్ను అందిస్తాయి . చందాదారులు నమోదు చేసుకునే వయస్సును బట్టి నెలకు 755 నుండి 200 వరకు చెల్లిస్తారు, ప్రభుత్వం వారి సహకారాన్ని జమ చేస్తుంది. ప్రస్తుతం కేంద్రం ప్రకటించే సార్వత్రిక పెన్షన్ పథకం గేమ్-ఛేంజర్ కావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. లక్షలాది మందికి వారి పదవీ విరమణ సంవత్సరాల్లో ఆర్థిక భద్రతను నిర్ధారిస్తుంది. ఈ పథకం విజయవంతంగా అమలు చేస్తే ప్రతి పౌరుడు వయస్సులో ఉన్నప్పుడు తమ కాంట్రిబ్యూషన్ జమ చేయడం ద్వారా వృద్ధాప్యంలో పింఛన్ పొందడానికి వీలు కల్పిస్తుంది.

# చరిత్ర సృష్టించిన జోఫ్రా ఆర్చర్

# స్పోర్ట్స్

ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో ఇవాళ (ఫిబ్రవరి 26) జరుగుతున్న కీలకమైన మ్యాచ్‌లో ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ చెలరేగిపోయాడు. ఈ మ్యాచ్‌లో ప్రస్తుతానికి (6 ఓవర్లు) మూడు వికెట్లు తీసిన ఆర్చర్.. తొలి వికెట్‌తో ఓ భారీ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. వన్డేల్లో ఇంగ్లండ్ తరఫున అత్యంత వేగంగా 50 వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. వన్డేల్లో 50 వికెట్ల మార్కును చేరుకునేందుకు ఆర్చర్‌కు కేవలం 30 మ్యాచ్‌లు మాత్రమే అవసరమయ్యాయి. గతంలో ఈ రికార్డు జేమ్స్ ఆండర్సన్ పేరిట ఉండేది. ఆండర్సన్ 31 వన్డేల్లో 50 వికెట్ల మార్కును తాకాడు. ఇంగ్లండ్ బౌలర్లు స్టీవ్ హార్మిసన్ 32, స్టీవ్ ఫిన్ 33 వన్డేల్లో 50 వికెట్లు తీశారు. వన్డేల్లో అత్యంత వేగంగా 50 వికెట్లు తీసిన రికార్డు శ్రీలంక మాజీ స్పిన్నర్ అజంతా మెండిస్ పేరిట ఉంది. మెండిస్ కేవలం 19 మ్యాచ్‌ల్లోనే ఈ మైలురాయిని తాకాడు. మెండిస్ తర్వాత నేపాల్ బౌలర్ సందీప్ లామిచ్చేన్ (22 మ్యాచ్‌ల్లో) అత్యంత వేగంగా 50 వికెట్ల మైలురాయిని తాకాడు.



వన్డేల్లో అత్యంత వేగంగా 50 వికెట్లు తీసిన టాప్-5 బౌలర్లు..
అజంత మెండిస్-19 మ్యాచ్‌లు
సందీప్ లామిచ్చేన్-22 అజిత్ అగార్కర్-23
మెక్‌క్లెనగన్-23
కుల్దీప్ యాదవ్-24

మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్తాన్ జోఫ్రా ఆర్చర్ ధాటి??కి ఆదిలోనే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆర్చర్.. 11 పరుగుల వద్ద గుర్బాజ్‌ను (6), 15 పరుగుల వద్ద సెదికుల్లా అటల్‌ను (4).. 37 పరుగుల వద్ద రహ్మత్ షాను (4) ఔట్ చేశాడు. అయితే ఇబ్రహీం జద్రాన్, కెప్టెన్ హష్మతుల్లా షాహిది నాలుగో వికెట్‌కు 103 పరుగులు జోడించి ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్‌కు జీవం పోశారు. హష్మతుల్లా 40 పరుగులు చేసి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో ఔటయ్యాడు.

అనంతరం జద్రాన్..అజ్మతుల్లా ఒమర్‌జాయ్ (29 నాటౌట్) సాయంతో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. జద్రాన్‌కు ఇది వన్డేల్లో ఆరో సెంచరీ. జద్రాన్ 2023 వరల్డ్‌కప్‌లో పటిష్టమైన ఆస్ట్రేలియాపై సెంచరీ సాధించాడు. జద్రాన్ సెంచరీ పూర్తయ్యాక అజ్మతుల్లా బ్యాట్‌ను ఝులిపిస్తున్నాడు.

లివింగ్‌స్టోన్ బౌలింగ్‌లో సిక్సర్.. మార్క్ వుడ్ బౌలింగ్‌లో వరుసగా బౌండరీ, సిక్సర్లు సాధించాడు. ప్రస్తుతం అజ్మతుల్లా 24 బంతుల్లో బౌండరీ, 3 సిక్సర్ల సాయంతో 39 పరుగులు చేసి అజేయంగా ఉన్నాడు. 37.3 ఓవర్ల అనంతరం ఆఫ్ఘనిస్తాన్ స్కోర్ 201/4గా ఉంది.

## రంజీ ఫైనల్లో శతక్కొట్టిన యువ కెరటం?



రంజీ ట్రోఫీ 2024-25 ఎడిషన్ ఫైనల్ మ్యాచ్ ఇవాళ (ఫిబ్రవరి 26) మొదలైంది. గతేడాది రన్నరప్ విదర్భ తొలిసారి ఫైనల్‌కు చేరిన కేరళతో తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో కేరళ టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బౌలింగ్ చేసిన కేరళకు ఆదిలోనే ఫలితం లభించింది. ఆ జట్టు బౌలర్ నిధీశ్ మ్యాచ్ రెండో బంతికే విదర్భ ఓపెనర్ పార్థ్ రేఖడేను (0) ఔట్ చేశాడు. అనంతరం నిధీశ్ ఏడో ఓవర్‌లో మరో వికెట్ తీశాడు. 11 పరుగుల స్కోర్ వద్ద నిధీశ్ దర్శన్ నల్కండేను (1) పెవిలియన్‌కు పంపాడు. మరికొద్ది సేపటికే విదర్భ మూడో వికెట్ కోల్పోయింది. ఈసారి ఏడెన్ యాపిల్ టామ్ కేరళకు సక్సెస్ అందించాడు. టామ్.. విదర్భ స్టార్ బ్యాటర్ ధృవ్ షోరేను (16) ఔట్ చేశాడు. ఫలితంగా విదర్భ 24 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

### సెంచరీతో కదంతొక్కిన దనిశ్ మలేవార్

ఈ దశలో 21 ఏళ్ల దనిశ్ మలేవార్ సెంచరీతో కదంతొక్కి విదర్భను మళ్లీ మ్యాచ్‌లోకి తీసుకొచ్చాడు. దనిశ్ 168 బంతుల్లో సెంచరీ పూర్తి చేసి ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నాడు. దనిశ్ తన సెంచరీ మార్కును సిక్సర్, బౌండరీతో అందుకున్నాడు. దనిశ్‌కు స్టార్ ఆటగాడు కరుణ్ నాయర్ సహకారం అందిస్తున్నాడు. కరుణ్ సైతం అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. దనిశ్, కరుణ్ నాలుగో వికెట్‌కు అజేయంగా 158 పరుగులు జోడించారు. 63 ఓవర్లు ముగిసే సరికి విదర్భ స్కోర్ 183/3గా ఉంది. దనిశ్ 116.. కరుణ్ 51 పరుగులతో ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నారు.

### భీకర ఫామ్‌లో దనిశ్

దనిశ్ ప్రస్తుత రంజీ సీజన్‌లో భీకర ఫామ్‌లో ఉన్నాడు. ఈ సీజన్‌లో దనిశ్ 13 ఇన్నింగ్స్‌ల్లో రెండు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీల సాయంతో 600 పైచిలుకు పరుగులు చేశాడు. ఫైనల్లో సెంచరీతో మెరిసిన దనిశ్.. క్వార్టర్ ఫైనల్, సెమీస్‌లో అర్ధ సెంచరీలతో రాణించాడు. దనిశ్ ఇదే సీజన్‌తో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆంధ్రతో జరిగిన అరంగ్రేటం మ్యాచ్‌లోనే అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. అనంతరం వరుసగా 46, 42, 59, 115, 17, 13, 3, 75, 0, 79, 29, 118లి పరుగులు స్కోర్ చేశాడు

## ఐదో స్థానానికి ఎగబాకిన విరాట్..
# టాప్-10లో నలుగురు టీమిండియా బ్యాటర్లు

ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ల హవా కొనసాగింది. టాప్-10లో ఏకంగా నలుగురు భారత బ్యాటర్లు చోటు దక్కించుకున్నారు. శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. రోహిత్ మూడు, విరాట్ ఐదు, శ్రేయస్ అయ్యర్ తొమ్మిది స్థానాల్లో ఉన్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్‌పై సెంచరీ చేయడంతో విరాట్ ఓ స్థానాన్ని మెరుగుపర్చుకుని ఐదో స్థానానికి చేరాడు. తాజా ర్యాంకింగ్స్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ సెంచరీ హీరోలు గణనీయంగా లబ్ది పొందారు. విల్ యంగ్ 8 స్థానాలు మెరుగుపర్చుకుని 14వ స్థానానికి.. బెన్ డకెట్ 27 స్థానాలు మెరుగుపర్చుకుని 17వ స్థానానికి.. రచిన్ రవీంద్ర 18 స్థానాలు మెరుగుపర్చుకుని 24వ స్థానానికి.. టామ్ లాథమ్ 11 స్థానాలు మెరుగుపర్చుకుని 31వ స్థానానికి.. జోస్ ఇంగ్లిస్ 18 స్థానాలు మెరుగుపర్చుకుని 88వ స్థానానికి చేరారు. టాప్-10లో భారత బ్యాటర్లతో పాటు బాబర్ ఆజమ్ (2), హెన్రిచ్ క్లాసెన్ (4), డారిల్ మిచెల్ (6), హ్యారీ టెక్టార్ (7), చరిత్ అసలంక (8), షాయ్ హోప్ (10) ఉన్నారు. బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. టాప్-10లో కుల్దీప్ (3వ స్థానం?) మినహా భారత్‌కు ప్రాతినిథ్యం లేదు. లంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్‌లో కొనసాగుతుండగా.. రషీద్ ఖాన్ రెండో స్థానంలో ఉన్నాడు. కేశవ్ మహారాజ్, బెర్నార్డ్ స్కోల్జ్, మ్యాట్ హెన్రీ, మిచెల్ సాంట్నర్, గుడకేశ్ మోటీ, షాహీన్ అఫ్రిది, ఆడమ్ జంపా టాప్-10లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. టాప్-10లో ఎలాంటి మార్పులు లేవు. మొహమ్మద్ నబీ, సికందర్ రజా, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, మెహిది హసన్ మిరాజ్, రషీద్



ఖాన్, మిచెల్ సాంట్నర్, మ్యాక్స్‌వెల్, బ్రాండన్ మెక్‌ముల్లెన్, రవీంద్ర జడేజా, గెర్హార్డ్ ఎరాస్మస్ టాప్-10లో కొనసాగుతున్నారు. ఈ వారం? ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో ఒకే ఒక చెప్పుకోదగ్గ మార్పు జరిగింది. న్యూజిలాండ్ ఆటగాడు మైఖేల్ బ్రేస్‌వెల్ ఏకంగా 26 స్థానాలు మెరుగుపర్చుకుని 11వ స్థానానికి చేరాడు. జట్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. టీమిండియా ఎవరికీ అందనంత ఎత్తులో టాప్ ప్లేస్‌లో కొనసాగుతుంది. ఆసీస్, పాకిస్తాన్ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. న్యూజిలాండ్, సౌతాఫ్రికా, శ్రీలంక, ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, వెస్టిండీస్ ఆతర్వాతి స్థానాల్లో నిలిచాయి.




# భార్య నిక్కీ గల్రానీతో విడాకుల వార్తలు

## సంచలన విషయం బయట పెట్టేసిన హీరో ఆది

నటుడు ఆది పినిశెట్టి గురించి తెలుగు ఆడియెన్స్ కు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. స్టార్ డైరెక్టర్ రవిరాజా పినిశెట్టి వారసుడిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు ఆది. హీరోగా, విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి అనతికాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ముఖ్యంగా రంగస్థలంలో రామ్ చరణ్ అన్నయ్య పాత్రలో ఆది నటన అందరికీ కన్నీళ్లు తెప్పించింది. కాగా గతంలోలా ఇప్పుడు ఎక్కువగా సినిమాల్లో కనిపించడం లేదీ ట్యాలెంటెడ్ యాక్టర్. ఆది చివరిగా 2023లో రిలీజైన పార్ట్ నర్ సినిమాలో నటించాడు. మళ్లీ ఇప్పుడు శబ్దం సినిమాతో మన ముందుకు వస్తున్నాడు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా ఫిబ్రవరి 28న థియేటర్లలో రిలీజ్ కానుంది. దీంతో ఈ సినిమా ప్రమోషన్లలో ఆది చురుగ్గా పాల్గొంటున్నాడు. ఈ క్రమంలోనే తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నాడు. ఇదే సందర్భంగా తన భార్య ప్రముఖ హీరోయిన్ నిక్కీ గల్రానీతో విడిపోతున్నట్లు వస్తోన్న వార్తలపైనా ఈ నటుడు స్పందించాడు. "నిక్కీ నాకు మొదటి నుంచి మంచి స్నేహితురాలు. నా కుటుంబసభ్యులకు కూడా ఆమె అంటే ఎంతో ఇష్టం. మా ఇంట్లో వాళ్లు కూడా నిక్కీకి బాగా నచ్చారు. ఆమెతో ఉంటే నేను సంతోషంగా ఉంటాననిపించింది. అందుకే ఇరు పెద్దల అంగీకారంతోనే మేము వివాహం చేసుకున్నాం. మేం ఎంతో సంతోషంగా జీవితాన్ని కొనసాగిస్తున్నాం. అయితే ఈ మధ్యన మేమిద్దరం విడాకులు తీసుకుంటున్నామని యూట్యూబ్‌లో కథనాలు వచ్చాయి. మొదట వాటిని చూసి నేను షాకయ్యాను. బాగా కోపం వచ్చింది. ఆ తర్వాత ఆయా ఖాతాల్లో ఉన్న పాత వీడియోలు చూశాను. వారు అన్నీ ఇలాంటి వీడియోలే పెడుతున్నారని అర్తమైంది. దీంతో వాళ్లను పట్టించుకోకపోవడం మంచిదనిపించింది. క్లిక్స్ కోసం ఎంతకైనా తెగిస్తారని అప్పుడే నాకు అర్థమైంది' అని ఆది పినిశెట్టి చెప్పుకొచ్చారు. ఆది పిని శెట్టి, నిక్కీ గల్రానీలది ప్రేమ వివాహం. వీరిద్దరూ పలు సినిమాల్లో హీరో, హీరోయిన్లుగా నటించాడు. ఈ క్రమంలోనే ఇద్దరూ ప్రేమలో పడ్డారు.ఆ తర్వాత పెద్దల అనుమతితో 2022 మే 18న పెళ్లిపీటలెక్కారు.



# వీరమల్లు కోసం గుర్రపు స్వారీ చేసిన నిధి



ఏపీ డిప్యూటీ సీఎం అయ్యాక పవన్ కళ్యాణ్ నుంచి వస్తున్న మొదటి సినిమాగా హరిహర వీరమల్లు మీద క్రమంగా అంచనాలు ఊపందుకుంటున్నాయి. మూడేళ్ళ నిర్మాణం వల్ల హైప్ కొంచెం తక్కువగా ఉందని ఫ్యాన్స్ ఫీలవుతున్నా వాళ్ళ ఊహలకు ఏ మాత్రం అందని రీతిలో విజువల్ గ్రాండియర్ ఉంటుందని యూనిట్ సభ్యులు ఊరిస్తున్నారు. ఇప్పటిదాకా రెండు పాటలు వచ్చేశాయి. మాట వినాలి గురుడా మాట వినాలి క్రమంగా ఎక్కుతుండగా, కొల్లగొట్టినాదిరో మాస్ ఆడియన్స్ కి నచ్చేస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ ఈ మూవీలో తను పోషిస్తున్న పంచమి పాత్రతో పాటు మరికొన్ని ముచ్చట్లు పంచుకుంది. ఇంకొక్క పాటకు సంబంధించి కేవలం రెండు రోజుల షూట్ మాత్రమే నిధికి పెండింగ్ ఉంది. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ కు మంచి డాన్స్ సీక్వెన్సులు ఇందులో ఉండబోతున్నాయి. వాటికి సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఇంకా వదల్లేదు. గతంలో నిర్వహించిన వర్క్ షాప్ లో ప్రాక్టీస్ ఆల్రెడీ అయిపోయింది కాబట్టి ఇకపై టైం వేస్ట్ చేయడం లాంటివి ఉండవు. వీరమల్లు కోసం ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, క్లాసికల్ డాన్స్ నేర్చుకుంది నిధి అగర్వాల్. పంచమి ఫ్లాట్ క్యారెక్టర్ కాదు. బోలెడు ట్విస్టులు, షేడ్స్, మలుపులు ఉంటాయి. రెండో భాగానికి సంబంధించిన కొన్ని ఎపిసోడ్స్ ఆల్రెడీ షూట్ చేయడం అయిపోయింది. చూశారుగా పంచమి చెప్పుకునే కబుర్లు.



# తెలుగులోనూ వచ్చేస్తున్న శంభాజీ మహారాజ్!

ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' గా రూపుదిద్దుకుని, జాతీయ స్థాయిలో విశేష ఆదరణ పొందుతోంది. ఈ సినిమాను హిందీతో పాటు ఇతర భారతీయ భాషల్లోనూ అనువదించి విడుదల చేసి ఉంటే బాగుండేదని కొన్ని రోజులుగా వివిధ వర్గాలు కోరుతున్నాయి. మిగిలిన భాషల సంగతి ఎలా ఉన్నా... తెలుగువారి కోరిక మాత్రం ఇప్పుడు నెరవేరబోతోంది. మార్చి 7న ఈ సినిమాను తెలుగులో డబ్ చేసి అల్లు అరవింద్ కు చెందిన గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ విడుదల చేయబోతోంది. 300 కంటే ఎక్కువ బ్లాక్ బస్టర్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చిత్రాలను రిలీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ వున్న గీతా ఆర్ట్స్ కు ఈ అవకాశాన్ని దినేశ్ విజన్ కు చెందిన మాడ్డాక్ ఫిలిమ్స్ సంస్థ ఇచ్చింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప -2' సినిమాతో హిందీలో 'ఛావా' విడుదల కావాల్సి ఉంది. కానీ 'పుష్ప' ఫీవర్ కు భయపడి 'ఛావా' చిత్రం విడుదలను మేకర్స్ వాయిదా వేసుకున్నారు. అది ఓ రకంగా ఇద్దరికీ కలిసొచ్చింది. ఎందుకంటే... 'పుష్ప -2'లో నటించిన రశ్మికా మందణ్ణే 'ఛావా'లోనూ నాయిక పాత్రను పోషించింది. ఇప్పుడు 'ఛావా' చిత్రాన్ని గీతా ఆర్ట్స్ పంపిణీ చేయడం కూడా అందరికీ ఆనందాన్ని ఇస్తోంది. ప్రస్తుతం గీతా ఆర్ట్స్ సంస్థ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో నిర్మిస్తున్న లేడీ ఓరియంటెడ్ మూవీ 'ది గర్ల్ ఫ్రెండ్'లో రశ్మికా మందణ్ణ టైటిల్ రోల్ ప్లే చేస్తోంది. ఓ రకంగా ఆమెతో గాఢానుబంధం ఉన్న సంస్థే 'ఛావా' తెలుగు వర్షన్ ను విడుదల చేస్తోంది. విక్కీ కౌశల్ శంభాజీగా నటించిన 'ఛావా'లో, రష్మిక మందణ్ణ యేసుబాయి భోంస్లేగా, అక్షయ్ ఖన్నా ఔరంగజేబుగా, డయానా పెంటీ జినత్-ఉన్-నిస్సా బేగంగా, అశుతోష్ రాణా హంబిర్రావ్ మోహితేగా, దివ్య దత్తా సోయారా బాయిగా నటించారు.

# పూజా హెగ్డేను అలా చూసి తట్టుకోగలరా?

పూజా హెగ్డే హీరోయిన్‌గా అరంగేట్రం చేసి దశాబ్దం దాటింది. కానీ ఇన్నేళ్లు గడిచినా ఆమెను ఒక గ్లామర్ హీరోయిన్‌గానే చూస్తున్నారు. ఆమె నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలు చేసింది తక్కువ. 'అరవింద సమేత' లాంటి కొన్ని చిత్రాల్లో మాత్రమే కొంత నటనకు ప్రాధాన్యం లభించింది. అలాంటి పాత్రల్లోనూ ఆమె గ్లామరే హైలైట్ అయింది తప్ప.. నటన గురించి పెద్దగా మాట్లాడుకోలేదు. అందం కోణంలో తప్ప నటన కోసం చూడని కొద్దిమంది హీరోయిన్లలో పూజా ఒకరని చెప్పాలి. అలాంటి హీరోయిన్లను డీగ్లామరస్, పెయిన్ ఫుల్ క్యారెక్టర్లలో చూడడానికి ప్రేక్షకులు ఇష్టపడరు కూడా. గతంలో కాజల్ అగర్వాల్ కూడా ఈ కోవకే చెందేది. ఐతే పూజా కెరీర్లో తొలిసారిగా డీగ్లామరస్ రోల్ చేయబోతోందని.. ఆమెను ఒక షాకింగ్ క్యారెక్టర్లో రాఘవ లారెన్స్ చూపించబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. కాంఛన సిరీస్‌లో నాలుగో సినిమా తీయడానికి రాఘవ లారెన్స్ రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. ఇందులో పూజా హెగ్డేను కథానాయికగా ఎంచుకున్నాడు. ఆమె ఈ సినిమాలో చెవిటి-మూగ అమ్మాయిగా కనిపించబోతోందనే వార్త ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పూజా లాంటి గ్లామర్ హీరోయిన్ ఇలాంటి పాత్ర చేయడం ఏంటి అని తన ఫ్యాన్స్ అవాక్కవుతున్నారు. ఇంతకుముందు 'గంగ' (కాంఛన-3)లో సినిమాలో నిత్యా మీనన్‌ను దివ్యాంగురాలిగా చూపిస్తే బాగానే కుదిరింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com